# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
22 ఏప్రిల్ 2026


## ప్రతి విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి
# సహాయం చేసే విధంగా తయారవ్వాలి

**కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎల్లకాలం ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటుంది**

**కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి కె ఎస్ ఎఫ్ చైర్పర్సన్**





**మునుగోడు ,ఏప్రిల్ 21 (నినాదం):**

పేద విద్యార్థులు చదువుకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం(2025-2026) లో ప్రథమ స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం పొందిన విద్యార్థిని విద్యార్థులకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద 25000, 15000, 10000 నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను అందజేశారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు..ఈ కార్యక్రమాన్ని మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో జ్యోతి ప్రజ్వలన చేసి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణులైన 151 మంది విద్యార్థిని విద్యార్థులను సన్మానించి 24,50000 రూపాయల చెక్కులతో పాటు జ్ఞాపికలను అందజేశారు.పేదింటి విద్యార్థులకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత ఏడాది జులై 6న, 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా 15000, 10000, 7500 రూపాయల నగదు బహుమతిని 62 ప్రభుత్వ పాఠశాలలోని 189 విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు... అదే స్ఫూర్తితో ఈ ఏడాది మరో అడుగు ముందుకేసి ఇంటర్లో ఉత్తీర్ణత సాధించిన వాళ్లకు నగదు బహుమతిని అందించారు.. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న ఈ సహాయానికి పేద తల్లిదండ్రుల్లో తమ పిల్లల్ని బాగా చదివించాలని ధైర్యం పెరిగింది... ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు చేస్తున్న ఈ సహాయానికి విద్యార్థిని విద్యార్థులు ఎంతో స్ఫూర్తి పొంది భవిష్యత్తులో తాము కూడా ఎదిగి పదిమందికి సహాయం చేసే విధంగా తయారవుతామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి హామీ ఇచ్చారు.కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ లక్ష్మీ మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు చెప్పిన మాటలకు మేము కూడా స్ఫూర్తి పొందుతున్నామని, ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థిని విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి సాయం చేసే విధంగా తయారవ్వాలని,ఆకాంక్షించారు..2018 లో గడపగడప తిరిగి ఎంతో మంది సమస్యలు తెలుసుకున్నామని పది సంవత్సరాలుగా రాజగోపాల్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్నారని, మునుగోడు నియోజకవర్గం నాయకులందరూ మీ ప్రాంతంలో ఉన్న సమస్యలను నా దృష్టికి తీసుకురావాలని కోరారు... మా ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తుందని భగవంతుడు ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ఇస్తుంటాడు తమకున్న దాంట్లో తోచినంత ఇతరులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యా వైద్య విషయంలో సమల మార్పులు తీసుకొస్తుంది.నాకంటే ఎక్కువగా సమాజం కోసం లక్ష్మి పరితపిస్తుందని, కరోనా కాలంలో ఐదు కోట్ల రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకుల పంపిణీలో ఆమె కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. రాజగోపాల్ రెడ్డి. ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను మనం ప్రోత్సహించాల్సిందేనని వాళ్ళ తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిందేనని పిల్లల భవిష్యత్తు కోసం మరింత సహాయం చేయాల్సిందేనని తీర్చి చెప్పారు. నేను బడిని గుడితో సమానంగా చూసే వ్యక్తిని అని మానవసేవే మాధవ సేవకు భావించి సమాజంలో మార్పు తీసుకురావాలన్నారు.. మునుగోడులో పదిమంది లక్షలు పదిమంది రాజగోపాల్ రెడ్డి తయారవ్వాలని రాజగోపాల్ రెడ్డి ఒక్కడే అనుకుంటే కాదని ప్రతి ఒక్కరూ మీ గ్రామాలలో మీకు చేతనేంత సహాయం చేయాలని కోరారు.. విద్యా వైద్యం సమాజంలో రెండు కండ్ల లాంటివి అని ప్రతి ఒక్కరూ గురుతర బాధ్యతగా ఆ విషయాల కోసం సహాయం చేయాలన్నారు... పేద తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ అవసరమైతే బంగారం అమ్మి కూడా చదివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్యా వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుందని, ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థిని విద్యార్థులను సెల్ఫోన్లకు దూరంగా ఉంచాలని, డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ గేమ్స్ బెట్టింగ్స్ కు ఆకర్షితులు కాకుండా అనునిత్యం పిల్లల ప్రవర్తనను గమనిస్తూ చెడు మార్గం వైపు వెళ్లకుండా కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని అన్నారు... మనకోసం మనం బ్రతకడంలో గొప్పేం లేదని మనకోసం మనం బ్రతుకుతూ మన చుట్టూ ఉన్న వారి కోసం బ్రతకడమే గొప్పతనం అని ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న వారి కోసం ఎంతో కొంత సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్, మండల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ పట్టణంలో రెండవ రోజు కోతుల వేట

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం):**

నిర్మల్ పట్టణంలో గత కొంతకాలంగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న కోతుల సమస్యను రెండవ రోజు మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య చక్రవర్తి ఆధ్వర్యంలో పట్టణంలోని ద్యాగవాడలో 78 కోతులను ఈరోజు పట్టుకోవడం జరిగింది.ఈ కోతులను సుధీర ప్రాంతాల్లో విడిచిపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని చాలా త్వరలోనే నిర్మల్ పట్టణ ప్రజలు కోతుల బెడద నుంచి పూర్తి విముక్తి పొందుతారని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి వెల్లడించారు.




## అద్వైత వేదాంత స్థాపకులు
## శంకరాచార్యుల జయంతి వేడుక

**నిర్మల్ ప్రతినిధి, బాసర ఏప్రిల్ 21 (నినాదం ):**

నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో అద్వైత సిద్ధాంత కర్త, వేదాంత వ్యవస్థాపకులు ఆదిశంకరాచార్యులె జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి, వేదమంత్రాచరణలతో. ఆలయంలో శంకర జయంతి పూజలు నిర్వహించారు. ఇట్టి మహత్తర కార్యక్రమంలో సరస్వతి ఆలయ ఈవో విజయరామరావు, సంజీవ పూజారి వేదాచార్యులు వైదిక బృందం మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారుల ఎదుగుదలపై
## తల్లిదండ్రులకు అవగాహన అవసరం

**చింతపల్లి, ఏప్రిల్ 20(నినాదం)**

చిన్నారుల సమగ్ర ఎదుగుదల కోసం తల్లిదండ్రులకు సరైన అవగాహన ఎంతో అవసరమని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని తీదేడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ అభియాన్ అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోషకాహార లోపాల కారణంగా చిన్నారులు రక్తహీనత, బరువు తగ్గడం, ఎదుగుదలలో లోపం వంటి సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదల కోసం సమతుల్యమైన పోషకాహారం అందించడం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యత అని ఆమె సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా ఐరన్, కాల్షియం మాత్రలు తీసుకోవడంతో పాటు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరూ పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రసన్న లక్ష్మి, అంగన్వాడీ ఉపాధ్యాయులు మద్రు వెంకటమ్మ, జూలురి స్వప్న, రావు లక్ష్మి, జెల్ల కవిత, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ సహజం

**మండల విద్యాధికారి నీరజ**

**చేగుంట, ఏప్రిల్ 21 (నినాదం )**

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని చేగుంట మండల విద్యాధికారి నీరజ అన్నారు. మండల పరిధి లోని చిన్న శివనూర్ పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా గా పనిచేసిన బత్తుల రాములు, మంగళవారం రిటైర్డ్అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల లో ఏర్పాటు చేసిన సన్మాన సభలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి తో, కలిసి మాట్లాడుతూ. పాఠశాలలో విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ చూపుతూ, వారి ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకునేలా చేసిన బత్తుల రాములు కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆయన శేషజీవితం ప్రశాంతమైన వాతావరణంలో గడవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ వరలక్ష్మి స్వామి గౌడ్, ఉపసర్పంచ్ బొల్ల ప్రశాంత్,చేగుంట మండల పిఆర్టియు టి ఎస్ అధ్యక్షులు గజగట్ల నాగరాజు, టీఆర్టిఎఫ్ అధ్యక్షులు జగన్ లాల్, యూటీఎఫ్ అధ్యక్షులు బాలపోచయ్య, ఎస్టియు ప్రధానకార్యదర్శి మనోహర్, తపస్ అధ్యక్షులు వెంకటేష్,టిపిటీఫ్ అధ్యక్షులు నర్సింగ రావు,ఎస్జీటీయూ అధ్యక్షులు గొర్రె మల్లిఖార్జున్,రాష్ట్ర నాయకులు, వెంకట్రామిరెడ్డి, ప్రభాకర్, పిన్నం శ్రీనివాస్,శంకర్, కొండల్ రెడ్డి, విఠల్ రెడి, వరాల నర్సింలు, చల్లా లక్ష్మణ్ ,జిల్లా నాయకులు చల్లా రామకృష్ణ, పాండు,నగేష్, రాజశేఖర్, తిరుపతి,కృష్ణమూర్తి, గోపాల్, వివిధ గ్రామాల, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**కళాశాల ప్రిన్సిపల్ పి.సుధాకృష్ణ**

**భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 21( నినాదం):**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ 2026 -27 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశానికి ఈనెల 6వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని హాసన్ పర్తి గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పి. సుధా కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలు హాజరైన విద్యార్థిని విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కామన్ ఎంట్రన్స్ టెస్ట్ లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు సిఓఈ వృత్తి విద్యలు సైనిక కళాశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సీఈసీ, హెచ్ఈసి మొదలైన గ్రూపులలో ప్రవేశం పొందవచ్చు అని తెలిపారు. పూర్తి వివరాల కోసం సమీపంలోని గురుకుల కళాశాలలో సంప్రదించవచ్చని హసన్పర్తి ప్రిన్సిపల్ పి .సుధాకృష్ణ తెలిపారు.

## సమీకృత మార్కెట్లో
# దుకాణాల కేటాయింపు

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ వెల్లడి**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం)**

వనపర్తి పట్టణంలోని నూతన సమీకృత మార్కెట్ లో గల 32 దుకాణాలు, ఒక సూపర్ మార్కెట్, ఒక బాంక్వ్యాట్ హాల్ ను లాటరీ పద్ధతి ద్వారా అత్యంత పారదర్శకంగా నిర్వహించి దుకాణాలను కేటాయించినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ వెల్లడించారు. మంగళవారం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లోని దుకాణాల కేటాయింపు కోసం మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతి ద్వారా దుకాణాల కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ మొత్తం 32 దుకాణాలు, ఒక సూపర్మార్కెట్, ఒక బాంక్వ్యాట్ హాల్ కోసం 318 దరఖాస్తులు రాగా వచ్చిన దరఖాస్తులకు అత్యంత పారదర్శకంగా లక్కీ డ్రా పద్ధతిలో దుకాణాలను కేటాయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ రావ్ , డిఎం స్వరణ్ సింగ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఇతర అధికారులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు





## మట్టపల్లి రజక సత్రంలో
# 30న మహా అన్నదానం

**హుజూర్నగర్ ,ఏప్రిల్ 21(నినాదం):**

మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం సందర్భంగా మట్టపల్లి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు రజక అన్నదాన సత్రంలో 30వ తేదీన మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య తెలిపారు. హుజూర్నగర్ పట్టణంలో చిలకరాజు దశరథ నివాసంలో మంగళవారం జరిగిన మట్టపల్లి రజక సత్రం కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా స్వామి వారి కళ్యాణం సందర్భంగా రజక కుల బంధువుల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో రజక కులస్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. అన్నదాన కార్యక్రమంకు సత్రం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు మాజీ ఎంపీపి గూడెపు శ్రీనివాస్, రేపాకుల కోటయ్య దుగ్గి వర్మ ఉద్దగిరి శ్రీనివాస్, గూడెపు నాగలింగం, ఇందిరాల రామకృష్ణ, తాడికొండ కిషోర్ ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్ ఫలితాలలో కే ఎల్ ఎన్ కళాశాల విద్యార్థుల జయకేతనం

**మిర్యాలగూడ ఏప్రిల్ 22 (నినాదం ):**



నేడు వెలువడిన ఈ ఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో కే ఎల్ ఎన్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ ఆల్ ఇండియా 351 ర్యాంక్ ను కే. చరణ్ సాధించి టాప్ నిట్ లో సీటు సాధించే ర్యాంక్ సాధించటం గర్వకారణమన్నారు.అదే విధంగా కే .శివ చరణ్ 7577 ర్యాంక్ ఇంకా అడ్వాన్స్ కి సెలెక్ట్ అయిన వారు సి హెచ్ .మౌనిక,ఎస్కె అస్మా ,బి .చాణక్య ,పి .శ్రీవల్లి, ఎన్ .మనస్విని ,ఎల్ .హేమలత సాధించారు. ఇరువై సంవత్సరాలగా వరుస విజయాలు సాధిస్తున్న ఏకైక కళాశాల కే ఎల్ ఎన్ జూనియర్ కాలేజీ అని రాబోయే రోజుల్లో కూడా అత్యుత్తమ ర్యాంక్ లు సాధిస్తామని ప్రణాళిక తో విద్య బోధన చేస్తున్నామని కరెస్పాండంట్ కిరణ్ కుమార్ డైరెక్టర్స్ టీ .నరేందర్ రెడ్డి పి ఎల్ ఎన్ రెడ్డి , హనుమంత రెడ్డి ,బి .చైతన్య ఆనంద్ తెలిపారు

# సంగారెడ్డిలో పండుగలా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**క్యాంపు కార్యాలయం వద్ద భారీ గజమాలలతో సత్కారం.. రక్తదాన, అన్నదాన కార్యక్రమాలతో చాటుకున్న సేవాభావం**







**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 21(నినాదం):**

సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా, హట్టహాసంగా నిర్వహించబడ్డాయి. పట్టణమంతా ఎమ్మెల్యే శుభాకాంక్షల ఫ్లెక్సీలు, బ్యానర్లతో నిండిపోగా, క్యాంపు కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే వివిధ మండలాల నుండి భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తలు క్రేన్ల సహాయంతో భారీ గజమాలలు వేసి, శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం పార్టీ శ్రేణుల కేరింతల మధ్య ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భారీ కేక్ కట్ చేసి అందరికీ జన్మదిన మిఠాయిలు పంచారు. ఈ వేడుకల్లో భాగంగా రాజకీయ సందడితో పాటు సేవా కార్యక్రమాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంగారెడ్డి పట్టణం 13వ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం అందరి ప్రశంసలు అందుకుంది. ఎమ్మెల్యే స్వయంగా ఈ శిబిరాన్ని సందర్శించి, రక్తదానం చేసిన యువతను అభినందించారు. వారికి స్వయంగా సర్టిఫికెట్లను అందజేసి వారిలోని సామాజిక బాధ్యతను కొనియాడారు. అనంతరం నిరుపేదల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కూడా ప్రారంభించి సేవా గుణాన్ని చాటుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా తరలివచ్చిన వారికి, అలాగే సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజల ప్రేమాభిమానాలే తనను మరింత ఉత్సాహంగా పని చేసేలా ప్రోత్సహిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో జిల్లా స్థాయి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కాటారం గురుకులంలో హ్యాండ్బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

**కాటారం, ఏప్రిల్ 21(నినాదం ):**

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా స్థానిక కాటారం ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం బాలుర కళాశాలలో హ్యాండ్బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ సోమోజీ, గర్ల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎ. మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. వెంకటయ్యలు ప్రారంభించారు. ఈ నెల 20 నుండి 29 వరకు నిర్వహించనున్న ఈ శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల పీడీ కల్పన, పిఈటిలు కుడిమేత మహేందర్, మంతెన శ్రీనివాస్, మూల వెంకటేష్, డిప్యూటీ వార్డెన్ రజనీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పట్టుబడిన అవినీతి జలగలు

**వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ సీ ఐ, సరోజ, ఎస్ ఐ రాణిలు లంచం తీసుకున్నట్లు నిర్ధారణ**

**వికారాబాద్, ఏప్రిల్ 21 (నినాదం):**



భాదిత మహిళలకు సత్వర న్యాయం జరగాలని అందుకు ప్రత్యేకంగా మహిళా పోలీస్ స్టేషన్ ఉండాలని ప్రభుత్వం భావించి. జిల్లాలో మహిళా పోలిస్టేషన్ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలో కూడా మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటైయింది. నిత్యం పదుల సంఖ్యలో భాదితులు న్యాయం కోసం పోలిస్టేషన్ గడప తొక్కుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల తాండూర్ కు సంబంధించిన ఫిర్యాదు మహిళా పోలిస్టేషన్ అధికారులకు అందించి. విచారణ చేపట్టిన పోలీసు అధికారులు సీ ఐ సరోజ నే త్రుత్వంలో కేసు విచారణ కొనసాగుతుంది. ఈ కేసుకు సంబంధించి ఆరుగురిపై వేధింపుల అభియోగం పై ఫిర్యాదు అందుకున్న పోలీసులు నిందితులతో బేరం కుదుర్చుకున్నారు. ఒకరికి పది వేల రూపాయల చొప్పున 60 వేల రూపాయలు ఇవ్వాలని పోలీసులు డిమాండ్ చేయడంతో ఎట్టకేలకు 40 వేల రూపాయలకు బేరం కుదిరింది. ముందుగా 20 వేల రూపాయలు పోలీసులకు అందించారు. మిగతా రూపాయలు కొంత ఆలస్యమవుతుందని నమ్మబలికి నేరుగా అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించారు. డి ఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో పథకానికి శ్రీకారం చుట్టారు. వివరాలు సేకరించి నిర్ధారణ చేసుకుని లంచం డిమాండ్ చేసిన మహిళా పోలిస్టేషన్ సీ ఐ సరోజ, ఎస్ ఐ రాణి లను గతంలో ఇచ్చిన 20 వేల లంచం పై ఆధారాలతో సోమవారం పోలిస్టేషన్ కు చేరుకున్న ఏసీబి డిఎస్పీ ఆనందకుమార్ బృందం సీ ఐ సరోజ, ఎస్ ఐ రాణిలను లోతుగా విచారణ జరిపారు. దీంతో లంచం తీసుకున్నట్లు అంగీకరించిన్నట్లు డి ఎస్పీ తెలిపారు. తదుపరి విచారణ కొనసాగుతుందని తెలిపారు.

## అవినీతిపై ఎక్కుపెట్టిన బాణం కౌన్సిలర్ ఇర్షాద్

**వికారాబాద్, ఏప్రిల్ 21(నినాదం):**



నా వ్యక్తిగత కుటుంబ సమస్యను కొందరు తప్పుదారి పట్టించి, నా మీద, నా కుటుంబ సభ్యుల మీద సెక్షన్ 498A కింద కేసులు నమోదు చేయించారు. ఈ సందర్భంలో, వికారాబాద్ ఉమెన్స్ పోలీస్ స్టేషన్లో స్టేషన్ బెయిల్ పేరుతో ఒక్కొక్కరికి రూ 10,000 చొప్పున మొత్తం రూ 60,000 లంచం డిమాండ్ చేయబడింది. మేము చట్టాన్ని గౌరవించే పౌరులమై, ఈ అవినీతి డిమాండ్ను సహించలేక, సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చాము. దాని ఫలితంగా, లంచం స్వీకరిస్తున్న సమయంలో సంబంధిత పోలీస్ అధికారులు పట్టుబడటం జరిగింది. ఇది నా వ్యక్తిగత విషయం మాత్రమే కాదు సమాజంలో జరుగుతున్న అవినీతి పై పోరాటం. ఇప్పటివరకు 5 మంది అవినీతి అధికారులను చట్టం ముందు నిలబెట్టడంలో నేను భాగస్వామి అయ్యాను. ప్రజల హక్కుల కోసం, న్యాయం కోసం నేను ఎప్పటికీ వెనుకడుగు వేయను. ప్రజలకు నా విజ్ఞప్తి ఎక్కడైనా అవినీతి జరుగుతుంటే భయపడకుండా ముందుకు వచ్చి పోరాడండి. చట్టం మీకు తోడుగా ఉంటుందని కౌన్సిలర్ అంతరంగంలోని ఉద్వేగాన్ని స్పష్టం చేశారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 22 ఏప్రిల్ 2026




## మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్క్ఫెడ్ డి ఎం ఓ శ్యామ్ కుమార్

**మధిర, ఏప్రిల్ 21(నినాదం):**

మార్క్ఫెడ్ డి ఎం ఓ శ్యాం కుమార్ నాగులవంచలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మొక్కజొన్నల రవాణా కోసం లారీల సంఖ్యను పెంచాలని, కాటాలు పూర్తయిన ధాన్యాన్ని గోదాములకు తరలించాలని కోరారు. అలాగే మొక్కజొన్నల కొనుగోలుపై ఉన్న పరిమితిని ఎత్తివేసి రైతులు పండించిన మొత్తం పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని డిఎంఓ శ్యాం కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా డిఎంఓ శ్యామ్ కుమార్ స్పందిస్తూ, ప్రస్తుతం తెలంగాణలో మాత్రమే మొక్కజొన్నల కొనుగోలు కొనసాగుతుందని తెలిపారు. త్వరలోనే లారీల సంఖ్యను పెంచి, స్టాకులు తరలించేందుకు చర్యలు తీసుకుంటామని, అలాగే కొనుగోలు పరిమితి నిబంధనల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ గంగాధర్, సొసైటీ స్పెషల్ ఆఫీసర్ సుధీర్ కుమార్, సీఈఓ శ్రీనివాసరావు, ఏడి విజయ చందన్, ఏవో మానస, ఏ ఈ ఓ కళ్యాణి, మరియు సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## కార్మిక సంఘాలతో చర్చించి ఆర్టీసీ సమ్మెను నివారించాలి

### టి ఎస్ ఆర్ టి సి, ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం లింగమూర్తి డిమాండ్

**మధిర, ఏప్రిల్ 21 (నినాదం):**

ఏప్రిల్ 22 మొదటి బస్సు నుండి ఆర్టీసీలో కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో మధిర డిపో వద్ద ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీలో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, సంస్థ కోసమే పని చేస్తున్న ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి శత్రువు పూర్వకంగా ఉంది. ప్రజా పరిపాలన గురించి పదే పదే మాట్లాడే ప్రభుత్వానికి 40 వేల ఆర్టీసీ కార్మికుల కుటుంబాలు ప్రజల్లా కనిపించకపోవడం విచిత్రం. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలి. ఆర్టీసీ సంఘాలను చర్చలకు ఆహ్వానించాలి. అన్ని డిమాండ్లపై చర్చలు జరిపి కార్మికుల సమస్యలను పరిష్కరించి, సమ్మెను నివారించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి వెంకన్న, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ కోటయ్య డిపో ఆర్గనైజింగ్ సెక్రటరీ సుందర్ రావు, ఉపాధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.




## మహదేవపురంలో బడిబాట కార్యక్రమం

**మధిర, ఏప్రిల్ 21(నినాదం):**

మంగళవారం మహదేవపురం గ్రామంలో జెడ్ పి ఎస్ ఎస్ హై స్కూల్ వారి ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిధిగా సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జీనుగు రాంబాబు, పంచాయతీ సెక్రెటరీ ఏ రంజిత్ కుమార్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సాలి నాగరాజు, జడ్పీఎస్ఎస్ హెచ్ఎం సాధు సమాధానం, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## 23న సీజ్ చేసిన ఇసుక వేలం

### ఈనెల 24న, మోర్తాడ్ మండల సివిల్ సప్లై గోదాం వద్ద పి.డి. ఎస్.బియ్యం వేలం: ఏరుగట్ల మండల తాసిల్దార్ వెల్లడి

**ఆర్మూర్, ఏప్రిల్ 21( నినాదం):**

బాల్కొండ నియోజకవర్గం ఏరుగట్ల మండలంలోని దోమ చందా గ్రామ గోదావరి నది తీర ప్రాంతంలో అక్రమంగా 200 ట్రిప్పుల ఇసుక నిల్వలను గత వారం రోజుల క్రితం సీజ్ చేయడం జరిగిందని ఎర్గట్ల మండల తాసిల్దార్ మల్లయ్యతెలిపారు. సీజ్ చేసిన ఇసుక నిల్వలను జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 23న, ఉదయం 11 గంటలకు దోంచంద గ్రామంలో సీజ్ చేసిన 200 ఇసుక ట్రిప్పుల ను బహిరంగంగా వేస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ ఇసుక వేలంలో ఆసక్తిగలవారు 200 రూపాయలు డిపాజిట్ చేసి, వేలం పాటలో పాల్గొని అవసరం ఉన్నవారు ఇసుకను దక్కించుకోవాలని తాసిల్దార్ మల్లయ్య పేర్కొన్నారు. అనంతరం ఈనెల 24న, ఏరుగట్ల మండలంలోని గుమ్మిరియాలు, నాగేంద్ర నగర్ గ్రామాలలో గత నెల 23న పట్టుకున్న పి.డి.ఎస్. బియ్యం 166 క్వింటాళ్ల బియ్యాన్ని మోర్తాడ్ మండల ఎమ్మెల్సీ పాయింట్ గోదాం వద్ద వేలం వేస్తున్నట్లు తాసిల్దార్ తెలిపారు. ఇట్టి పీడీఎఫ్. బియ్యం వేలంపాటలో పాల్గొనదల్చినవారు పదివేల రూపాయల డిడి చెల్లించి, బియ్యం వేలం పాటలో పాల్గొని దక్కించుకోవాలని ఏరుగట్ల మండల తాసిల్దార్ మల్లయ్య తెలిపారు.

# కష్టపడి పనిచేస్తే ఏ లక్ష్యమైనా సాధ్యం

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### విజయం తర్వాత ఆగకుండా ఇంకా ఉన్నత లక్ష్యాలు సాధించాలి

### ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులకు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 21(నినాదం)**

ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ, విద్యార్థు లను అభినందిస్తూ, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని, కష్టపడి పని చేస్తే ఎంతటి విజయమైనా సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తన చిన్నతనంలో తనకు ప్రత్యేకమైన కలలు లేదా ఆత్మవిశ్వాసం లేవని, అయితే ఇంటర్ ఫలితాలు తనలో నమ్మకాన్ని పెంచాయని తెలిపారు. కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలమనే విశ్వాసం అప్పుడు కలిగిందని చెప్పారు. ప్రస్తుతం మంచి మార్కులు సాధించిన ప్రతి విద్యార్థిలో ప్రతిభ, మేధస్సు ఉన్నాయని, వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.విద్యార్థులు ఇప్పటితోనే ఆగకుండా ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని, మంచి కళాశాలలో సీటు పొందేందుకు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని తెలిపారు. మంచి విద్యా సంస్థల్లో చదవడం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలు, జీవన శైలీలు తెలుసుకునే అవకాశం ఉంటుందని, ఎప్పుడూ తక్కువగా భావించకూడదని సూచించారు. కష్టపడి పనిచేస్తూ, మనపై మనం నమ్మకం ఉంచితే ఏ లక్ష్యమైనా సాధ్యమని పేర్కొన్నారు. విజయం సాధించిన వారిలో మేధస్సు, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, కష్టపడే స్వభావమనే మూడు ముఖ్య లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఒకసారి విజయం సాధించిన తరువాత అక్కడే ఆగిపోకుండా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రయత్నించాలన్నారు.

విద్యార్థులు ఎల్లప్పుడూ మంచి పరిజ్ఞానాన్ని సాధించే దిశగా కృషి చేస్తే విజయం సహజంగా వస్తుందని, వైఫల్యాలు మనల్ని ఆపకూడదని చెప్పారు. జీవితం అనేది సవాళ్లతో నిండినదని, వాటిని ఎలా అధిగమిస్తామన్నదే ముఖ్యమని పేర్కొన్నారు. కష్టాల ద్వారా వచ్చిన ఫలితాలు మరింత విలువైనవని తెలిపారు.జీవితంలో అవకాశాలు ఎప్పుడూ ఉంటాయని, ఒక అవకాశం కోల్పోయినా మరో అవకాశం వస్తుందని, విద్యార్థులు తమ లక్ష్యాల సాధనలో పట్టుదలగా ఉండాలని సూచించారు. అడ్డంకులు, వైఫల్యాలను పాఠాలుగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు.ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల విద్యను నేర్చుకోవడం సులభమైందని, సోషల్ మీడియా, రీల్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్‌ను సానుకూలంగా వినియోగిస్తూ కొత్త విషయాలను నేర్చుకోవాలని, ప్రపంచంలో జరుగుతున్న మార్పులను నిరంతరం తెలుసుకుంటూ ఉండాలని చెప్పారు.విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, ప్రతి నెల ఒక కొత్త పుస్తకం చదివే లక్ష్యాన్ని పెట్టుకోవాలని సూచించారు. చదివిన విషయాలను రాసుకునే అలవాటు పెంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ... విద్యార్థులను తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచాలని ప్రోత్సహించారు. ప్రతి విద్యార్థిని వారి లక్ష్యాల గురించి అడిగి తెలుసుకుని, వాటి సాధనకు అవసరమైన మార్గదర్శకత్వం అందించారు. కొంతమంది విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాలను చూసి కృషి చేసి మంచి ఫలితాలు సాధించామని చెప్పడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఇకపై విద్యార్థులు పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని, ఆ పరీక్షలలో మూడు గంటల సమయం ఎంతో కీలకమని, ముందుగానే సమగ్రంగా సిద్ధం కావాలని సూచించారు. మనకంటే ఎక్కువ కష్టాలు ఎదుర్కొనే వారు ఎంతో మంది ఉన్నారని గుర్తుంచుకుని ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.....కాలేజీల్లో నిర్వహించిన ప్రత్యేక తరగతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడంలో ఎంతో సహాయ పడ్డాయని తెలిపారు. ఆ తరగతుల వల్లే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించ గలిగామని పేర్కొన్నారు. అలాగే, ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు సహకరించిన జిల్లా యంత్రాంగం, లెక్చరర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రభుత్వ విద్యార్థినీ, విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కే.రవిబాబు, కెజిబివి, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ఆర్జేసీ, స్కూల్ ఆఫ్ ఎక్స్లెన్స్, అంబేద్కర్ కళాశాల, మోడల్ కాలేజీ ఎస్ఓలు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి





**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం)**

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు ఎంతగానో దోహదపడతాయని, అందుకే ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల్లో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రి కుంటలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న హాకీ, క్రికెట్ సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సమ్మర్ ట్రైనింగ్ క్యాంప్ ఈరోజు నుండి ప్రారంభమై ఏప్రిల్ 29 వరకు కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి కలెక్టర్ పాఠశాల వంటగదిని పరిశీలించారు. వంటగది పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించాలన్నారు. వంటగదిలో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, మెస్స్ మిటీకి చెందిన విద్యార్థులు రిజిస్టర్లలో సంతకాలు చేస్తున్నారా లేదా అన్న విషయంపై విచారణ చేశారు.అలాగే సంక్షేమ వారోత్సవాల భాగంగా పాఠశాలలో నిర్వహిస్తున్న క్విజ్, డ్రాయింగ్, వ్యాస రచన పోటీలను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సరైన సమాధానాలు చెప్పిన వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్స రస్వతి, పాఠశాల సిబ్బంది, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు





## విద్యార్థులు చదువుతో పాటు జనరల్ నాలెడ్జిపై దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచన

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం)**

విద్యార్థులు చదువుతో పాటు జనరల్ నాలెడ్జి పై కూడా దృష్టి పెట్టి అన్ని అంశాలపై సమగ్ర పరిజ్ఞానం సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలలో వివిధ సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల నుండి మొత్తం 5 జట్లు పాల్గొన్నాయి. ప్రతి జట్టులో 5 మంది చొప్పున మొత్తం 25 మంది విద్యార్థులు క్విజ్ లో, వ్యాసరచనలో 25 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ హాజరై విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సరైన సమాధానాలు చెప్పిన వారిని అభినందించారు. క్విజ్ పోటీలలో మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు మొదటి స్థానంలో నిలవగా, తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారు. అలాగే వ్యాసరచన పోటీలలో 'ఏఐ పాత్ర' అనే అంశంపై ఉత్తమంగా రాసిన నికిత, అక్షిత, నికిత, విజయమని విద్యార్థులను ప్రశంసించారు. విజేతలైన వారందరికీ కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్విజ్ కార్యక్రమం విద్యార్థులలో పోటీ భావనను పెంపొందించడమే కాకుండా వారి జ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి దోహదపడిందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు ప్రపంచ భూమి దినోత్సవానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## మధిరను స్వచ్ఛమైన, పరిశుభ్రమైన, ఆదర్శప్రాయమైన పట్టణంగా తీర్చిదిద్దుతా





**మధిర, ఏప్రిల్ 21(నినాదం):**

స్వచ్ఛతకు ఆదర్శంగా, పరిశుభ్రతకు నిలయంగా మధిర పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం కోరారు. మంగళవారం మధిర మున్సిపాలిటీ మడుపల్లి లో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, 5 వ వార్డు కౌన్సిలర్ పిల్లి సునీత, 6 వ వార్డ్ కౌన్సిలర్ వేమిరెడ్డి లక్ష్మీ తులసి, 7 వ వార్డు కౌన్సిలర్ శీలం నర్సిరెడ్డి లతో కలిసి చైర్మన్ సామినేని సుజాత విస్తృతంగా పర్యటించారు. ముందుగా మడుపల్లి లో గల డ్రై రిసోర్స్ కన్స్ట్రక్షన్ సెంటర్ (డి డి ఆర్ సి సి) తడి, పొడి, చెత్త వేరు చేయు మిషన్ సెంటర్ ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ సిబ్బందితో చైర్మన్ సుజాత మాట్లాడుతూ తడి చెత్తను (ఆహార వ్యర్థాలు, కూరగాయల వ్యర్థాలు) సేంద్రీయ ఎరువుగా మార్చి ఈ ఎరువులు రైతులకు విక్రయించడం ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు. అలాగే ప్రజల్లో తడి, పొడి చెత్త వేరు చేసి ఇచ్చే పద్ధతి పై శానిటేషన్ అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే మడిపల్లిలోని 5,6,7, వార్డుల్లో మెయిన్ రోడ్, వార్డుల్లో సిసి రోడ్ల కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలసి మడిపల్లి రోడ్ల సమస్యను వివరిస్తానని చైర్పర్సన్ సామినేని సుజాత తెలిపారు. మడుపల్లి సైడ్ డ్రైనేజీలు, రోడ్లు సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

## చింతల ఆంజనేయ స్వామికి మాజీ మంత్రి ప్రత్యేక పూజలు





**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం)**

వనపర్తి పట్టణంలోని చింతల ఆంజనేయ స్వామి దేవాలయాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి, సుఖసంతోషాల కోసం స్వామివారిని ప్రార్థిస్తూ ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డికి ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్, రాము, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు

## పిడుగు పాటుకు రెండు జెర్సీ ఆవులు మృతి

### రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలంటున్న గ్రామస్తులు

**కల్వకుర్తి ఏప్రిల్ 21 (నినాదం)**


ఊరుకొండ మండలంలోని బాల్య లోక్య తండా గ్రామపంచాయతీ కి చెందిన కేతవత్ చంధ్య నాయక్ అనే రైతుకు రెండు జెర్సీ ఆవులు పిడుగు పాటుకు గురై మృతి చెందినట్లు రైతు తన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి సమీపంలో ఆవులకు పాకవేసి అందులో రెండు జెర్సీ ఆవులను ఉంచినట్లు తెలిపారు.ఈ క్రమంలో ఉన్నట్టుండి అకాల వర్షాల ప్రభావముతో ఉరుములు, మెరుపులు రావడంతో పిడుగుపాటు పడినట్లు రైతు తన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో పాకలో కట్టి ఉంచిన ఆవులపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు వాపోయాడు. స్థానికులతో మొరపెట్టుకొని కుటుంబం మొత్తం బోరుణ విలపించ సాగినట్లు స్థానికులు తెలిపారు. రెండు జెర్సీ ఆవుల విలువ సుమారుగా రూ.1,50,000 లక్షలకు పైగా ఉంటాయని, రైతు తన ఆవేదనతో తెలిపారు.ఈ కుటుంబం జెర్సీ ఆవుల పాలతో జీవనం కొనసాగించేవారని శోకసముద్రంలో మునిగినట్లు గ్రామస్తులు వాపోతున్నారు.ఏది ఏమైనా ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు



## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కాకతీయకు ఆలిండియా ర్యాంకులు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం)**











జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న కాకతీయ విద్యార్థులు ఆలిండియా ర్యాంకులు కైవసం చేసుకున్నారు. రాష్ట్రంలోనే కాకుండా జిల్లాలో తమకు ఎలాంటి బ్రాంచీలు లేకున్న తొలి ప్రయత్నంలోనే ఇంటర్ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా ర్యాంక్ సాధించారని కాకతీయ విద్యాసంస్థల చైర్ పర్సన్ సి హెచ్.విజయ లక్ష్మి తెలిపారు. సీనియర్ ఇంటర్ విద్యార్థులు ఎస్.హేమ 132, రాఖీ 1763, రమాదేవి 2800, బి సంధ్య 2984, ఎస్.ఆర్థిక 4761, హెచ్.భరత్ 6430, శరత్ చంద్ర 8388, అమృత వర్షిణి 9461, ఎ.అత్రీజ్ 9955, జే.తన్విక 10292 ర్యాంకులు సాధించగా కాకతీయ ఐఐటి/మెడికల్ అకాడమీ డైరెక్టర్ సిహెచ్ రామోజీ రావు (ఐఐటియన్) వారిని సన్మానించారు. ఈ సంధర్బంగా రామోజిరావు మాట్లాడుతూ.. కాకతీయ విద్యాసంస్థకు వేరే జిల్లాలో, ఇతర బ్రాంచీలలో సాధించిన ఆలీండియా ర్యాంక్స్ కాదని కేవలం నిజామాబాద్ కాకతీయలో సాధించిన ర్యాంకులు అని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. 10 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్ లో ఆలిండియా స్థాయి ర్యాంకులు సాధిస్తే 50 మంది విద్యార్థులు ఐఐటి అడ్వాన్స్డ్ కు అర్హత సాధించారన్నారు. తమ విద్యార్థులు జిల్లా స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించి కాకతీయ విద్యాసంస్థల పేరు నిలబెట్టారని అన్నారు. ఇందుకు కృషి చేసిన అధ్యాపక బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ తెజస్విని, సిహెచ్ రాజా, ఐఐటి అకాడమీ డీన్ నాగరాజు, ప్రిన్సిపాల్ సందిప్ కులకర్ణీ, రణదిష్, వైస్ ప్రిన్సిపాల్ శ్యాం, జ్యోత్స్న తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

బుధవారం, తెలంగాణ
22 ఏప్రిల్ 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలి

### చేవెళ్ళ నియోజకవర్గం ఇంచార్జ్ నాగని రామకృష్ణ



**చేవెళ్ళ ఏప్రిల్ 21( నినాదం):** తెలంగాణ జన సమితి పార్టీ నాల్గవ రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజక వర్గ ఇంచార్జ్ నాగాని ఆర్కే ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రం నాగర్ గూడ కూడలి లో గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ జిల్లా అధ్యక్షుడు ధార సత్యం గారు హాజరై మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాం గారి నాయకత్వాన్ని గుర్తుచేశారు. అలాగే, రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఉద్యమ ఆశయాల సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ గారి ఆశయాలతో ఏర్పడిన తెలంగాణ జన సమితి పార్టీ నాల్గవ రాష్ట్ర ప్లీనరీకి ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ కారులు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు..ఈ ప్లీనరీలో రాష్ట్రంలోని ప్రధాన సమస్యలపై చర్చించి, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించనున్నారు. కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త రవి రంగారెడ్డి జిల్లా యువజన సమితి కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్ తాళ్లపల్లి సర్పంచ్ మాణిక్యం గౌడ్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సమ్మి చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ పెంటయ్య కృష్ణయ్య బి ప్రకాష్ లక్ష్మయ్య శ్రీనివాస్ వెంకటయ్య మోహన్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు..

## అంగరంగ వైభవంగా దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

### మేడపల్లి పరిసర గ్రామాల్లో భక్తి శ్రద్ధల వెల్లువ

### ఐదు రోజుల పాటు ఘనంగా కార్యక్రమాలు





**నల్లబెల్లి,ఏప్రిల్ 21 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లి, రాంపూర్, గొల్లపల్లి, లక్ష్మీ తండా, రామారావు తండా గ్రామాల్లో భక్తి వాతావరణం నెలకొంది. దేవగౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠ మహేశ్వర స్వామి, సురమాంబ దేవి, రేణుక ఎల్లమ్మ తల్లి, వన మైసమ్మ దేవతల నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఈ నెల 22 నుంచి 26 వరకు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, ధార్మిక కార్యక్రమాలునిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.కార్యక్రమాలకు నాంది పలుకుతూ బుధవారం ఉదయం 6 గంటలకు ఎర్రమ్మ తల్లి గుడి వద్ద నుంచి దేవతలను ఊరేగింపుగా మేడపల్లి గ్రామానికి తీసుకురానున్నారు. ఈ ఊరేగింపులో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పూలు, జలాలతో దేవతలకు ఘన స్వాగతం పలకాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ మహోత్సవాలకు మేడపల్లి పరిసర గ్రామాల భక్తులందరూ సతీసమేతంగా, పిల్లలతో సహా విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని దేవతల ఆశీస్సులు పొందాలని దేవగౌడ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రతిరోజూ వివిధ ధార్మిక కార్యక్రమాలు, హారతులు నిర్వహించనున్నారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం దిశగా అడుగు



**నల్లబెల్లి, ఏప్రిల్ 21 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు రోజు రోజుకు తీవ్రమవుతున్న నేపథ్యంలో, రామతీర్థం గ్రామంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంచాయతీ ఆధ్వర్యంలో కీలక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో బస్టాండ్ సమీపంలో బోర్ వేయింపు కార్యక్రమాన్ని ఈరోజు ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులోకి తీసుకురావడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు గ్రామ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోదిల వసంత–శోభన్ మాట్లాడుతూ, గ్రామంలో చాలా కాలంగా నీటి కొరత సమస్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని, దీనికి శాశ్వత పరిష్కారం కోసం బోర్ వేయింపు చేపట్టామని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ ఎం.డి. తహారా మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన ప్రాథమిక వసతుల కల్పనలో భాగంగా ఈ చర్య తీసుకున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రమేష్, మెరుగు శ్రీను తదితరులు పాల్గొని బోర్ పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు.గ్రామంలో నీటి కొరత సమస్యను పూర్తిగా నివారించేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు. ప్రజల సహకారం, పాలుపంచుకోవడం ద్వారా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.ఈ బోర్ వేయింపు కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్యకు తక్షణ ఉపశమనం కలగడమే కాకుండా, దీర్ఘకాలికంగా ఉపయోగకరంగా నిలుస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బతికున్న దివ్యాంగుడిని రికార్డుల్లో 'మరణం'!

### నిర్లక్ష్యానికి బలైన అంధ ఉపాధ్యాయుడు

### ఉద్యోగంపై ముప్పు..

### అధికారులపై చర్యల డిమాండ్




**నల్లబెల్లి,ఏప్రిల్ 21 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం అధికారుల నిర్లక్ష్యం మరోసారి అమానుష రూపంలో బయటపడింది. బతికే ఉన్న దివ్యాంగుడిని అధికారిక రికార్డుల్లో మృతుడిగా నమోదు చేసిన ఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది. రాయపర్తి మండలం పెర్కవేడు గ్రామానికి చెందిన దురిశెట్టి సుధాకర్ అనే అంధ దివ్యాంగుడు ఈ సంఘటనతో తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు.కంటిచూపు లేకపోయినా పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధించిన సుధాకర్, తన దివ్యాంగ పెన్షన్‌ను స్వచ్ఛందంగా వదులుకున్నాడు. అయితే సంబంధిత శాఖ సిబ్బంది కనీస స్థాయి విచారణ కూడా చేయకుండా ఆన్‌లైన్ రికార్డుల్లో అతన్ని 'మరణించినట్లు' నమోదు చేయడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.ధృవీకరణలో బయటపడిన నిర్లక్ష్యం ప్రస్తుతం ప్రభుత్వం సర్టిఫికేట్ల ధృవీకరణ ప్రక్రియ చేపడుతోంది. ఈ సమయంలో సుధాకర్ పేరు మృతుల జాబితాలో ఉండటం వెలుగులోకి వచ్చింది. దీంతో అతను పొందిన ప్రభుత్వ ఉద్యోగానికి ముప్పు ఏర్పడింది. చిన్నపాటి తప్పిదంగా భావించలేని ఈ నిర్లక్ష్యం బాధితుడి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశముంది. సామాన్యంగా రికార్డుల్లో పొరపాట్లు జరిగితే సవరించే అవకాశం ఉన్నప్పటికీ, ఈ ఘటనలో మాత్రం బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు విమర్శిస్తున్నారు. బతికే ఉన్న వ్యక్తిని మృతుడిగా నమోదు చేయడం వల్ల అతని హక్కులు, ఉపాధి అవకాశాలు నేరుగా ప్రభావితం అవుతున్నాయి. ఈ ఘటనపై దివ్యాంగుల హక్కుల సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎన్ పి ఆర్ డి ఇండియా జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు మాట్లాడుతూ,ఇది సాధారణ నిర్లక్ష్యం కాదు.. పచ్చి అమానుషం. కనీస విచారణ లేకుండా ఒక వ్యక్తిని రికార్డుల్లో చంపేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని మండిపడ్డారు. ఈ ఘటనకు బాధ్యులైన రాయపర్తి మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి సంబంధిత సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలితక్షణమే ,సస్పెండ్ చేయాలి,అని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి,సుధాకర్ దివ్యాంగ సర్టిఫికేట్‌ను పునరుద్ధరించాలిఅతని ఉద్యోగానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలిఅని కోరారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల బాధితుడి జీవితానికి నష్టం జరిగితే ఊరుకునేది లేదు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది అని అడ్డ రాజు హెచ్చరించారు.

## నందిగామలో కాంగ్రెస్‌కు ఊపిరి పోసిన భారీ చేరికలు

- దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కురుమ సంఘ నాయకుల రాజకీయ మార్పు



**నల్లబెల్లి,ఏప్రిల్ 21 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో రాజకీయ వాతావరణం మార్పు దిశగా పయనిస్తోంది. గ్రామ స్థాయిలో ప్రభావం కలిగిన కురుమ సంఘానికి చెందిన ప్రముఖ నాయకులు సమూహంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం,ఉత్సాహభరితంగా సాగింది.గ్రామంలోని కుల పెద్ద చిట్టె చిన్న ఐలయ్య ఆధ్వర్యంలో పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. వీరిలో చిట్టే చిన్న కొమురయ్య, కొమ్ము బాలరాజు, చిట్టే కుమారస్వామి, చిట్టే రవి (మాజీ వార్డ్ సభ్యుడు), చిట్టే తిరుపతి, చిట్టే లింగయ్య, చిట్టే చిన్న కుమారస్వామి, చిట్టే అయిలయ్య, చిమ్మ ఓదెలు, చిమ్మ రమేష్, చిమ్మా హేమంత్, కుండే రవి, కుండె రాజు, కుండే శ్రీనివాస్, కుండే రాములు, కానుగంటి సుమన్ తదితరులు ఉన్నారు. ఈ చేరికలతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలం గణనీయంగా పెరిగినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల విశ్వాసమే తమకు పెద్ద బలం అని, గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం కల్పిస్తూ, వారి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి దిశగాతీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ చరణ్ సింగ్, నందిగామ గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్ నాయక్, గ్రామ అధ్యక్షుడు జంగిలి మోహన్, రేలకుంట గ్రామ అధ్యక్షుడు వెంగళదాసు రమేష్, గాజులపాటి రవి, మూడు వీరస్వామి, కంచ రవి, కంచ బిక్షపతి, గూగులోతు రఫీద్ నాయక్, మోర్తాల మనోహర్రావు, మోర్తల రామారావు, మోరే రాజేశ్వరరావు, దూడల సుమన్ (మాజీ సర్పంచ్), బత్తిని మహేష్, జిల్లా మునీందర్, మాలోత్ రమేష్, దేగల కృష్ణ, ఎరకల నరేష్, అఖిల్ ఇంద్రారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, దొంతి మాధవ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి -- జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతం చేయడంలో తమ వంతు పాత్ర పోషిస్తామని స్పష్టం చేశారు.ఈ భారీ చేరికలు రానున్న రోజుల్లో స్థానిక రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ఆల్ ఇండియా యాదవ్ మహాసభ సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా వావిలాల మీనా యాదవ్

### రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి యాదవ్ చేతుల మీదుగా నియామకపత్రం అందజేత



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 21(నినాదం):** ఆల్ ఇండియా యాదవ్ మహాసభ సంగారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా దౌల్తాబాద్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన వావిలాల మీనా యాదవ్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని ఆల్ ఇండియా యాదవ్ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్ ఆమోదించగా, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, జి.హెచ్.ఎం.సి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ?ఈ కార్యక్రమంలో రాజు యాదవ్, పెరుగు ఐలేష్ యాదవ్, భాషా యాదవ్, మల్లేష్ యాదవ్, జంగయ్య యాదవ్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షురాలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యాదవ మహిళలను చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, సంగారెడ్డి జిల్లాలో సంఘం అభివృద్ధికి మీనా యాదవ్ తనవంతు సహకారం అందించాలని కోరారు.

**మీనా యాదవ్ కృతజ్ఞతలు:**
అనంతరం వావిలాల మీనా యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని యాదవ మహిళలందరినీ ఏకం చేసి, వారి సమస్యల పరిష్కారానికి, కమ్యూనిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

# తెలంగాణలో పారదర్శక జనగననే లక్ష్యంగా పటిష్టచర్యలు





- తెలంగాణలో జనాభా లెక్కల ప్రక్రియపై చురుకుగా పర్యవేక్షణ
- రాష్ట్ర సెన్సస్ (జనగణన) డైరెక్టర్ భారతి హోళికేరి

**చేగుంట, ఏప్రిల్ 21 (నినాదం)**
చేగుంట మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో జరుగుతున్న, ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగణన డైరెక్టర్ భారతి హోళీ కేరి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా, జరుగుతున్న జనగణన మొదటి విడత, మే 11 నుంచి జూన్ 9 వరకు, నిర్వహించడం జరుగుతుందని, జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసామన్నారు. ఎన్యుమరేటర్లు ,సూపర్వైజర్లు, క్షేత్రస్థాయిలోకి వెళ్లి 33 రకాల ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాలని, తెలిపారు. పకడ్బందీగా జన గణన చేపట్టాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, స్థానిక తహసిల్దార్ శివ ప్రసాద్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## గుడ్డి దశరథపై దాడి స్పాట్‌లోనే మృతి

### నిందితులు పరార్



**చేగుంట, ఏప్రిల్ 21 (నినాదం):** నిన్న రాత్రి మాసాయిపేట గ్రామంలో గల, కళ్ళు దుకాణం వద్ద, మాసాయిపేటకు చెందిన గుడ్డి దశరథ్ తండ్రి రామయ్య, వయసు 49 సంవత్సరములు, కులము ఎస్సీ మాదిగ, వృత్తి కూలి పని గారితో అదే గ్రామానికి చెందిన వడ్డే నగేష్ మరియు అతని అనుచరులైన వడ్డే శ్రీకాంత్, వడ్డే దుర్గ స్వామి, వడ్డే సందీప్, కలిసి గొడవ పడగా అంతలో వడ్డే శ్రీకాంత్, అక్కడే ఉన్న రౌతుతో గుడ్డి దశరథ్ తలపై కొట్టగా, అతను స్పృహతప్పి పోగా సమాచారం తెలుసుకున్న, అతని తమ్ముడు సిద్ది రమేష్, మరి ఒక్కడే ఉన్న ఇతర వ్యక్తులు తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి, తీసుకువెళ్లగా అక్కడ డ్యూటీ డాక్టర్ పరిశీలించి అప్పటికే చనిపోయినాడు, అని తెలుపగ, ఇట్టి విషయంలో మృతిని తమ్ముడు అయిన గుడ్డి సిద్ధి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినది అని తెలిపారు అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతిచెందిన దశరథ దగ్గరికి వచ్చి తూప్రాన్ డిఎస్పి, రామయంపేట సిఐ, చెట్లా తిమ్మాయిపల్లి కార్య దర్శి, మాసాయిపేట కార్యదర్శి, పరిశీలించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ నిందితులకు కఠినంగా శిక్ష పడే విధంగా చూస్తామని అన్నారు.

### రైతులకు మద్దతు ధర అందించేందుకే

## కొనుగోలు కేంద్రాలు

### మార్కెట్ చైర్మన్ దేవులపల్లి యాదగిరి



**సిద్దిపేట ఏప్రిల్ 21(నినాదం):** రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు అందించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని నంగునూర్ మండల మార్కెట్ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలిపారు.మండలంలోని నంగునూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో నంగునూర్, ఘనపూర్, కొండంరాజపల్లి,అక్కనపల్లి, సిద్దన్నపేట గ్రామాలలో తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి తో కలిసి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన టెంట్, నీటి వసతి పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు.కార్యక్రమంలో సర్పంచ్ లు, సానదుల బాలపోచయ్య,ఘనపూరం సాయిలు,సంగు పురేందర్,సిలివేణి అరుణ బాయ్,పోతారాజు రేణుక రమేష్, ఉపసర్పంచులు ,శ్రీధర్ గౌడ్, రాగుల కృష్ణ, మార్కెట్ వైచైర్మన్ సదులపవన్, బాగు శ్రీకాంత్ యాదవ్, డైరెక్టర్లు, రాజేశ్వర్, ఐలయ్య,రంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు,రాగుల కనకయ్య, తుపాకుల శ్రీనివాస్,శేఖర్ రెడ్డి, రాజి రెడ్డి,రాజినీకాంత్, మైసయ్య,బంగారు నర్సింలు, రాజు,తదితరులు పాల్గొన్నారు.

### పవన్‌కళ్యాణ్ త్వరగా

## కోలుకోవాలని ప్రత్యేకపూజలు



**సిద్దిపేట ఏప్రిల్ 21(నినాదం)**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని జనసేన నాయకులు ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం జనసేన నాయకులు మురార్ కార్ సాయికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ... ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జరిగిన శస్త్ర చికిత్స అనంతరం త్వరగా కోలుకొని ఆయురారోగ్యాలతో మళ్ళీ ప్రజాసేవలోకి రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు చుంచు నాగరాజు, అక్కు మల్లేశం, బండి పల్లి కృష్ణ గౌడ్, మంకాల శ్రీకాంత్, బట్టు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి ఆర్థికసాయం అందజేత



**మల్కాజిగిరి, ఏప్రిల్ 20 (నినాదం):** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బుధవారం వినాయక నగర్ లో భాయమ్మ అనే వృద్ధురాలి ఆరోగ్య రిత్యా నడవలేని స్థితిలో ఉన్నందున కాంగ్రెస్ పార్టీ వినాయక నగర్ డివిజన్ అధ్యక్షులు పిట్ల నాగరాజు, సీనియర్ నాయకులు గుండా నిరంజన్, పిట్ల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో వాకింగ్ స్టాండ్ తో పాటు రూ. 5 వేల ను ఆర్థిక సహాయం ను అందజేశారు. వినాయక నగర్ లోని ప్రభుత్వ హాస్పత్రిని సందర్శించి పేషెంట్స్ ఒక్క సౌకర్యాలను తెలుసుకున్నారు. అనంతరం వినాయక నాగర్ కి చెందిన సీనియర్ నాయకురాలు మంజుల ని కలిసి ఆమే ఆరోగ్యం గురించి తెలుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మైనంపల్లి హన్మంతరావు అండదండలు ఎల్లవేళలా మన పై కచ్చితంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో వినాయక నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, యూత్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బుధవారం, తెలంగాణ
22 ఏప్రిల్ 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ప్రతి ఇంటికి మంచినీరు లక్ష్యం

### చర్యల్లో సర్పంచ్ మర్రి సంధ్య



**అశ్వాపురం, ఏప్రిల్ 21 (నినాదం):** మండల పరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీలో ప్రతి ఇంటికి శుద్ధమైన మంచినీరు అందించడం లక్ష్యంగా కృషి చేస్తున్నామని సర్పంచ్ మర్రి సంధ్య తెలిపారు. గ్రామంలో మిషన్ భగీరథ పథకం కింద ఇంకా నీటి సరఫరా అందని ప్రాంతాలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఏఈ కిషోర్, పంచాయతీ కార్యదర్శి సంధ్య, పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామంలోని సమస్యాత్మక ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా మొండికుంట మెయిన్ రోడ్డులోని ఆర్డబ్ల్యూఎస్ మోటార్ నుంచి కేవీఆర్ ఫంక్షన్ హాల్ వరకు ఉన్న రహదారి ఇరువైపుల గృహాలకు మిషన్ భగీరథ నీరు అందకపోవడం గమనించారు. ఆ ప్రాంతాల్లో నీటి సరఫరా లేకపోవడానికి గల కారణాలను సమీక్షించి, అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. సంబంధిత అధికారులతో చర్చించి, పైపులైన్ విస్తరణ మరియు మరమ్మతుల పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి కుటుంబానికి తాగునీరు అందేలా కట్టుదిట్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని, గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తామని సర్పంచ్ మర్రి సంధ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లమల్ల శివకుమార్, పాలకవర్గ సభ్యుడు రామిడి శంబారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అది శంకరాచార్యుల జయంతి వేడుకలు



**పాలేరు ఏప్రిల్ 21( నినాదం)**
అది శంకరాచార్యులు జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి మండల కేంద్రం లోని శ్రీ ఉత్తరేశ్వరస్వామి దేవాలయం లో శంకరాచార్యుల విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. లలితా,సౌందల్య లహరి,పారాయణం ను నిర్వహించారు. పెద్ద మెత్తం లో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. దేవాలయం చైర్మన్ చంద్రమూళి,జక్కేపల్లి పాపయ్య,జ్వాలయ్య, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, ఆలయ అర్చకులు శివయ్య. ఉషారాణి,వేదమ్మ, పావని, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని కొనసాగించాలి

### కె.వి.రామిరెడ్డి డిమాండ్





**పాలేరు ఏప్రిల్ 21( నినాదం)**
మంగళవారం నేలకొండపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందుజరిగిన ఉపాధి హామీ కార్మికుల ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు కెవి రామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు నష్టం తీసుకొచ్చే విబిజి రాంజీ బిల్లు రద్దుచేసి ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని రెండు పూటలా ఫోటో విధానాన్ని రద్దు చేయాలని ప్రతి కుటుంబానికి 150 రోజుల పని కల్పించాలని రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దుక్కి నర్సింహారావు పెదపాక మల్లేశ్వరరావు రైతు సంఘం జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు రచ్చ నరసింహారావు దుగ్గి వెంకటేశ్వర్లు ముఖ్య కృష్ణ పైడిత నాగేశ్వరరావు పెద్దిరాజు నరసయ్య కే జానకి సామలేటి పద్మ, ప్రమీల, విజయ, శ్యామలైటి ముత్తమ్మ.కాలువ కోటేశ్వరరావు దేగల హరి గిరిజాల ఉపేందర్ గాదే వెంకటేశ్వరరావు మారుతి కొండలరావు మందడపు మురళీకృష్ణ పసుపులేటి నారాయణ కంటి పుల్లయ్య మధు డి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాల పరిశీలన...

### రైతులకు సూచనలు



**అశ్వాపురం,ఏప్రిల్ 21 (నినాదం):** మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక అధికారులు పరిశీలించారు. సర్పంచ్ మచ్చ నరసింహారావు ఆధ్వర్యంలో ఎమ్మార్వో సూర్యప్రకాశ్, ఎంపీడీవో ముత్యాలరావు కలిసి కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు కేంద్రంలో ఉన్న సదుపాయాలు, ధాన్యం నిల్వ విధానం, తూకం ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. రైతులు ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ తమ వరి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని అధికారులు సూచించారు. మధ్యవర్తులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కేంద్రాల ద్వారా అమ్మకం జరిపితే సరైన ధర లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో చటర్జీ, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, రైతులు ఆవుల రవి, తూము పెద్ద రాఘవులు, మనది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన సర్వేపై విమర్శలు...

### మాలలకు అన్యాయం జరిగిందని ఆగ్రహం

### మాలలపై వివక్ష ఆపాలి...

### చెట్టి సురేష్ పిలుపు



**అశ్వాపురం, ఏప్రిల్ 21(నినాదం):** రాష్ట్రంలో మాలల జనాభాను కావాలనే తక్కువగా చూపిస్తూ వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడానికి కుట్రలు జరుగుతున్నాయని మాల జన సమితి జేఏసీ పినపాక నియోజకవర్గ అధ్యక్షుడు చెట్టి సురేష్ ఆరోపించారు. అశ్వాపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కారణంగా మాలలకు విద్యా, ఉపాధి అవకాశాల్లో ఇప్పటికే అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన సర్వేలో కూడా మాలల పట్ల వివక్ష స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. 2011 జనాభా లెక్కల్లో 17 లక్షలకు పైగా ఉన్న మాలల సంఖ్య తాజా సర్వేలో 14 లక్షలకు తగ్గడం అనుమానాస్పదమని, ఇది ప్రభుత్వ ఉద్దేశపూర్వక వైఖరిని సూచిస్తోందని అన్నారు.
మాలల ఉపకులాలను విడదీసి లెక్కించడం ద్వారా అసలు జనాభాను తగ్గించి చూపించే ప్రయత్నం జరిగిందని ఆయన ఆరోపించారు. నేతకాని, మాలసాలె, మాల బైండ్ల వంటి ఉపకులాలను వేర్వేరు గ్రూపుల్లో చేర్చడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఈ సర్వే శాస్త్రీయంగా జరగలేదని, వెంటనే పునఃసర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా కొంతమంది మాలలు అభివృద్ధి సాధించడాన్ని అగ్రవర్ణాలు సహించలేకపోతున్నాయని, ఇంకా మెజారిటీ మాలలు వెనుకబడి అంటరానితనాన్ని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాలలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు ఈ అంశంపై స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. మాలల సమాజానికి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించలేని వారు తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన కోరారు. మాల విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు చైతన్యం పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల జన సమితి అశ్వాపురం అధ్యక్షుడు చెట్టి మనోజ్ కుమార్, మాల మహానాడు జిల్లా సహాయ కార్యదర్శి మేకల భాస్కర్, జూపల్లి ధ్రువకుమార్, చెట్టి మల్లేష్, రావుల అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకు కలిసికట్టుగా పోరాడాలి

- ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తునాయక్
- మేడే పోస్టర్ ఆవిష్కరణ



**ఎల్ బినగర్, ఏప్రిల్21(నినాదం):** కార్మికుల హక్కుల సాధనకు కలిసి కట్టుగా పోరాడాలని,మేడే మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం, పారిశ్రామిక ప్రాంతాలలో పెద్ద ఎత్తున ర్యాలీలు, జెండా ఆవిష్కరణలు, సభలు నిర్వహించాలని ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తునాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.దత్తునాయక్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 141 వ మేడే మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం, పారిశ్రామిక ప్రాంతాలలో పెద్ద ఎత్తున ర్యాలీలు, జెండా ఆవిష్కరణలు, సభలు నిర్వహించాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని అన్నారు. అదేవిదంగా సమాన పనికి సమాన వేతనం, మహిళా కార్మికులకు రక్షణ, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు ఇలాంటి అనేక పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలు రక్షించుకోవాలని కార్మిక వర్గానికి కోరారు.. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను కార్మికులందరూ రద్దు అయ్యేంతవరకు సంఘటితంగా పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మ గళ్ళ రాజు బ్రహ్మచారి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోటేష్, శ్రీశైలం, యాదయ్య, లింగం, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి





- ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసురత్నం

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం):** ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కొరకు ఏప్రిల్ 22 బుధవారం నుండి జరిగే సమ్మెను జయప్రదం చెయ్యాలని కోరుతూ నేడు జీడిమెట్ల ఆర్టీసీ బస్సు డిపో ఎదురుగా కార్మికుల సన్నాహక సదస్సులో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం,జిల్లా అధ్యక్షులు స్వామి,నియోజకవర్గం అధ్యక్షులు హరినాథ్ రావ్,ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి డేనియల్,కార్మికులు రాజు,గోవర్దన్ శ్రీనివాస్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యేసు రత్నం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఆర్టీసీ కార్మికులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని కోరుతున్నారే తప్ప వారు కొత్త కోరికలు కోరట్లేదని వాపోయారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి గెలిచాక ప్రభుత్వాలు వాటిని అమలు చెయ్యక పోవడం సిగ్గుచేటని యేసు రత్నం పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన వేతనాలు ఇతర సౌకర్యాలను కల్పిస్తానని ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాము ఎన్నికల హామీలలో పొందుపరిచిన ఆర్టీసీ కార్మికుల సమస్యల హామీలను బాధ్యతగా నెరవేర్చుటకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండికి పోతే కార్మికులు సమ్మెకు పోవడం ఖాయమని ప్రభుత్వానికి చెడ్డపేరు రావడం సత్యమని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేశారు. సమ్మె జయప్రదం కొరకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతూ ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# తాగునీటి పైపుల ద్వారా మురుగునీరు





### చర్యలు చేపట్టాలని డీజీఎంకు వినతి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ మెట్టుగాని గూడా, మోడీ అపార్ట్మెంట్స్, ఆదర్శనగర్, మహాలక్ష్మి నగర్ కాలనీవాసులు ఫాక్స్ డైరెక్టర్ పర్ష శ్రీనివాస్ యాదవ్ తో కలిసి వాటర్ వర్క్ డీజీఎం రవినాయకును కలిసి నీటి సమస్యపై ఫిర్యాదు చేశారు. తాగునీటి సరఫరా పైప్ లైన్ లలో మురుగునీరు కలుషితమవుతుందని బిజిఎం దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి పైపులలో మురుగునీరు కలిసి రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరకురా నీటి సరఫరాతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు పైపులలో కలుషిత నీ రావడంతో మరింత ఇబ్బందులు పడుతున్నారని బిజీ అని దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించి తాగునీటి పైప్లైన్ల ద్వారా మురుగునీరు కలుషితం కాకుండా సత్వర చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా పరుష శ్రీనివాస్ యాదవ్ డిజిఎంకు వివరించారు. వేసవికాలంలో ప్రజలకు సరిపోయేంత నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్, పెరయ్య, రవీందర్ సింగ్, ఈగ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో నకిలీ ఫుడ్ సేఫ్టీ అధికారుల అరెస్ట్

**అల్వాల్, ఏప్రిల్ 21( నినాదం):** ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు మంటూ హోటల్లు. స్వీట్ టాప్ యజమానులను బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు మహిళ ఆఫీసర్లను పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన మంగళవారం అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఓల్డ్ ఆల్వాల్ ఐజి ప్రాంతంలో స్వీట్ హౌస్ లో ప్రవేశించి మేము ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు అని చెప్పి యజమానికి బెదిరింపులకు పాల్పడ్డారు. దీనితో అనుమానం వచ్చిన స్వీట్ హౌస్ యజమాని స్థానిక ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీకాంతకు ఫోన్ చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీకాంత్ స్వీట్ హౌస్ వద్దకు చేరుకొని వారిని ప్రశ్నించగా తాము ప్రైవేట్ సమస్త వ్యక్తులమని తప్పించుకోవడానికి ప్రయత్నించాగా స్వీట్ హౌస్ యజమాని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ ఎల్లమ్మరాములు



**కొడంగల్, ఏప్రిల్21(నినాదం)**
బొంరాస్ పేట్ మండలం లోని తుంకిమెట్ల గ్రామపంచాయతీ లో గ్రామ సర్పంచ్ ఎర్ర ఎల్లమ్మరాములు ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రం ప్రారంభించారు. వేసవి కాలం సందర్భంగా మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల దాహార్తి తీర్చేందుకు, ప్రభుత్వ ఆదేశానుసారం చలివేంద్రం ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచంద్రారెడ్డి, మల్లికార్జున్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## 26న వాసవి మాత జయంతి ఉత్సవాలు



**ఎల్ బినగర్, ఏప్రిల్21(నినాదం):** వాసవి మాత సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 26 న వాసవి మాత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వాసవి మాత సేవా సమితి అధ్యక్షులు గుండా రామ కోటేశ్వర రావు తెలిపారు. మంగళవారం చైతన్యపురిలో వి శ్రీ ఛానల్, విశ్వంభర దినపత్రిక చైర్మన్ కాచం సత్యనారాయణకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ కొత్తపేట మోహన్ నగర్ కమర్షియల్ టాక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ లో ఉత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా సహస్రనామ కుంకుమార్చన జరుపుటకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. కుంకుమార్చన పాల్గొనేవారు ఆదివారము ఉదయం 10 గంటలకు హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రచ్చ శేఖర్, రాజు గుప్త తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి దేవాలయం ముందునుండి చెత్త ఆటోలు నడుపొద్దు

### కాలనీవాసుల ఆందోళన



**అల్వాల్, ఏప్రిల్ 21 (నినాదం):** వెంకటాపురం డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ త్రిశక్తి దేవాలయం (ముడుగుళ్లు) ఆలయంకిఅనుకోని ఉన్న కంటోన్మెంట్ బోర్డు లోపలకి రావాల్సిన చెత్త వాహనాలను దేవాలయం ముందు నుండి నడపవద్దని కాలనీవాసులు నిరసన తెలుపుతున్నారు. చెత్త ఆటోల వల్ల రోడ్డుపై చెత్త పడుతుండడంతోదుర్వాసనభరించలేకపోతున్నామని కాలనీవాసులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు ఆలయ సిబ్బందికోరారు. ఈ కార్యక్రమంలోపద్మ,దుర్గమ్మ,తిరుపతి, మహేంద్ర,శ్రీనివాస్, సుదర్శన్,వినోద్, పౌరుశంకర్, పాల్గొన్నారు

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
22 ఏప్రిల్
2026

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ



**మంచిర్యాల, ఏప్రిల్ 21,(నినాదం) :** ప్రజా పాలన ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎం.పి. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. రహదారులు, త్రాగునీరు, పారిశుధ్యం ఇతర సమస్యలపై తెలియజేసినట్లయితే అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా 75 లక్షల మంది రైతుల కొరకు 6 వేల కోట్ల రూపాయలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, రైతు సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. రైతు అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రైతుల వెన్నంటే ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రాణించేందుకు రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం అమృ త్ భారత్ పథకంలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజా పాలనలో పది సంవత్సరాల లో జరగని అభివృద్ధి రెండున్నర సంవత్సరాల కాలంలో జరిగిందని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనుల కొరకు నిధులు కేటా యించి క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేయడం జరుగుతుం దని తెలిపారు. ఇందులో భాగంగా అమృత భారత్ పథకంలో 25 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసే విధంగా పర్యవేక్షించడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, రైల్వే శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎర్త్ డే,పర్యావరణ పరిరక్షణపై
# అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్
భూమిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత
ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పచ్చదనం పెంపొందించాలి
ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో పోస్టర్ ప్రదర్శనకు ఆదేశాలు



**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్ 21(నినాదం):** జాతీయ ఎర్త్ డే సందర్భంగా పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి బండి ప్రకాష్ తెలిపారు.ఈ పోస్టర్‌ను నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఎన్.జి.సి,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సంయుక్తంగా రూపొందించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ మాట్లాడుతూ, పర్యావరణ సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్ల పెంపకం,నీటి సంరక్షణ,ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన,హరిత వాతావరణాన్ని అందించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.
ఈ పోస్టర్‌ను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల వద్ద ప్రదర్శించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం.షేక్,ఎస్సీ వెల్ఫేర్ అధికారి రవీందర్,ఎస్టీ వెల్ఫేర్ అధికారి,జిల్లా పరీక్షల అధికారి శ్రీ హనుమంతు, జి.సి.డి.ఓ అధికారి కవిత,నేషనల్ గ్రీన్ క్రాప్స్ జిల్లా కోఆర్డినేటర్ గూళ్ల అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎల్లమ్మ ఉత్సవాలు



**నిర్మల్ ప్రతినిధి/సారంగాపూర్, ఏప్రిల్ 21( నినాదం) :** సారంగాపూర్ మండల కేంద్రంలోని ఊరగుట్ట పైన గల ఎల్లమ్మ ఉత్సవాలు ఐదు రోజులు నుండి ఘనంగా నిర్వహించడం జరిగింది. మంగళవారం చివరి రోజు అమ్మవారికి బోనాలు సమర్పించినారు. అనంతరం కళ్యాణ వేడుక నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి అమ్మవారిని సందర్శించుకొని పూజలు నిర్వహించరు.గౌడ కులస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.ఈ సందర్భంగా మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దర్శనం చేసుకోవడంతో ఎంతో ఆధ్యాత్మిక అనుభూతి కలిగినదని తెలిపారు. ఆలయ సమీపంలో అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోనేరు భూమన్న, మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరయ్య రేషన్ డీలర్ నర్సారెడ్డి, బొల్లోజీ నారాయణ రెడ్డి,గౌడ కులస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.పి.డీ.సీ.ఎల్, ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్ 21(నినాదం) :** కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్.పీ.డీ.సీ.ఎల్,పెద్దపల్లి సర్కిల్ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 150 మందికి ఆసుపత్రి ఆర్థోపెడిక్ సర్జన్ డా.రాకేష్,జనరల్ సర్జన్ డా.తాహా, జనరల్ ఫిజీషియన్ డా.నాగరాజు వైద్య పరీక్షలు చేశారు.అవసరమైన వారికి వివిధ రకాల ఎముకల సమస్యలతో పాటు షుగర్,బీపీ, ఈసీజీ,2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ,పెద్దపల్లి సర్కిల్ ఎన్.పీ.డీ.సీ.ఎస్,ఉద్యోగులు, సిబ్బందికి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు,సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.ఈ శిబిరంలో ఎన్.పీ.డీ.సీ.ఎల్.ఎస్.ఈ. వి.గంగాధర్, డీ.ఈ.లు ఎస్.బాలయ్య, సీహెచ్ రాజబ్రహ్మచారి, వి.ప్రభాకర్, ఎస్ఏవో ఎం.తిరుపతయ్య,ఎం.ఆర్.టి. జె.రాంచందర్‌రావు,మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్,యూనస్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన

జీవిత లక్ష్యాలపై నిపుణుల మార్గదర్శనం



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 21 (నినాదం):** గట్ల నర్సింగ్‌పూర్ హై స్కూల్‌లో 10వ తరగతి పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థుల కోసం "స్ట్రెస్ మేనేజ్‌మెంట్, జీవిత లక్ష్యాలు మరియు ఆశయాలు" అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ, పరీక్షల్లో విఫలం కావడం జీవితాన్ని నిర్ణయించదని విద్యార్థులకు సూచించారు. ఒక్కసారి ఫెయిల్ అయినంత మాత్రాన నెగెటివ్ నిర్ణయాలు తీసుకోవద్దని హెచ్చరించారు. పట్టుదలతో మళ్లీ ప్రయత్నిస్తే తప్పకుండా విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. జీవితంలో క్రమశిక్షణ పట్టుదల , కష్టపడి పనిచేయడం ఉంటే ఎవరైనా తమ లక్ష్యాలను చేరుకోవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఒత్తిడిని అధిగమిస్తూ ముందుకు సాగడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డా. ప్రహసిత్, డా. రహ్మాన్ పాల్గొని విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై సూచనలు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ గారు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.



# ఇటుక బట్టీని సందర్శించిన జడ్జి గణేష్





**సుల్తానాబాద్, ఏప్రిల్ 21(నినాదం):** కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెంది న బాలిక కుటుంబాన్ని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గంగణేశ్ మంగళవారం పరామర్శిం చారు. బాధిత కుటుంబం పనిచేస్తున్న ఇటుక బ ట్టీ కి వెళ్లి మృతి వివరాలను బాలిక తల్లిదండ్రుల తో అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ఇటుక బట్టీల్లో కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. కార్మికుల కుటుంబా లకు రక్షణ కల్పించాలని ఇ టుక బట్టీ యజమానికి సూచించారు. న్యాయసే వాధికార సంస్థ ద్వారా బాధిత కుటుంబానికి తగు సహాయం అందిం చడం జరుగుతుందని, దాడికి సంబంధించిన వివరాల నివేదికను జిల్లా జడ్జికి పంపించడం జరుగుతుందని జడ్జి గణేశ్ తెలిపా రు. జడ్జి వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, ఏజీపీ దూడం ఆంజనేయులు తో పాటు పలువు రు న్యాయవాదులు పాల్గొన్నారు.

## సొంత కాంగ్రెస్ పార్టీలో
# కొందరి నేతల హల్ చల్

నువ్వా.. నీనా.. అంటూ దారి తీసిన ప్రోటోకాల్ ఫ్లెక్సీ వివాదం
సొంత పార్టీ నేతలే ఫ్లెక్సీని చింపారంటూ ఆగ్రహం
అర్ధరాత్రి వేళ ఫ్లెక్సీని చింపి, గూండాల్ల ప్రవర్తించారంటూ ధ్వజం
పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత



**సుల్తానాబాద్, ఏప్రిల్ 21(నినాదం):** గ్రూపు రాజకీయాలకు తావు తీసే విధంగా సొంత కాంగ్రెస్ పార్టీలో కొందరు నేతలు ప్రవర్తిస్తున్నారం టూ సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు సుల్తానాబాద్ పట్టణంలోని ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దేందుకు రూ. 12 కోట్లతో ప్రారంభించనున్న కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు సిహెచ్ విజయ రమణరావుకు స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ప్రోటోకాల్ పాటించి, ఏర్పాటు చే యడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం సం దర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని ఓర్వలేక కొందరు కాంగ్రెస్ నేతలు అర్ధరాత్రి వేళ గుండాల్లా ప్రవర్తించి, కత్తులతో ఫ్లెక్సీలు కోసి, చింపివేశారని ఆవేదన వ్య క్తం చేశారు. సొంత పార్టీ నేతలే ఈ ఘతుకానికి పాల్పడ్డారని, గ్రూపు రాజకీయాలకు తావు తీసే విధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

# రైతులు విధిగా భూసార పరీక్షలు నిర్వహించాలి

మండల వ్యవసాయ అధికారి పైడితల్లి
హాజరైన సర్పంచ్ ఏరుకొండ స్రవంతి తిరుపతి గౌడ్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 21 (నినాదం):** రైతులు విధిగా భూసార పరీక్షలు నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి పైడితల్లి, కృషి వి జ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ పిల్లి కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండ లం చిన్నకల్వల గ్రామంలో సమగ్ర ఎరువుల యజ మాన్యం, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వాడ కంపై రైతులకు అవగాహన సదస్సును వ్యవసా య అధికారి పైడితల్లి ఆధ్వర్యంలో నిర్వహించా రు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ విచక్షణ రహితంగా పంటలపై ఎరువులు వాడడం ద్వారా పంట పెట్టుబడి పెరగడంతో పాటు భూసా రం దెబ్బతిం టుందని అన్నారు. రైతులందరూ విధిగా భూసార పరీక్షలు చేయించి వాటి ఫలితాల ఆధారంగా సిఫారస్ చేసిన ఎరువులను వాడడం ద్వారా పెట్టుబడి తగ్గుతుందని వాటితో పాటు సూక్ష్మ పోషక లోపాలను అధిగమించవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా భూసార పరీక్షల ని మిత్తం మట్టి నమూనాలను సేకరించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ ప్రశాంత్ గ్రామ సర్పంచ్ ఏరుకొండ స్ర వంతి రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను
# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్

**మంథని ఏప్రిల్ 21 (నినాదం) :** రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ సహకార సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ అన్నారు. మంథని మండలం లక్కెపూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ పంతంగి లక్ష్మి - శ్రీనివాస్, తో కలిసి ప్రారంభించారు. తోట గోపయ్యపల్లి కేంద్రాన్ని సర్పంచ్ దొబ్బల రమేష్, గాజులపల్లి కేంద్రాన్ని కారెంగుల సుధాకర్, మైదుపల్లి కేంద్రాన్ని పంతంగి లక్మన్, గుమ్నూర్ కేంద్రాన్ని ఉప సర్పంచ్ నక్క కుమార్ లు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ఏ గ్రేడుకు 2389, సాధారణ రకానికి రూ.2369 ధరను పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో



సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, మాజీ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల గొంతుక,
# రాజకీయ పోరాట సభ పోస్టర్ ఆవిష్కరణ


25న జరిగే మహాసభ ను జయప్రదం చేయండి
తెలంగాణ జాగృతి నాయకుల పిలుపు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 20 (నినాదం) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మౌలాలి డివిజన్‌లో మంగళవారం తెలంగాణ జాగృతి నాయకులు మద్దాలి సాయి కుమార్ ఆధ్వర్యంలో కల్వకుంట్ల కవిత నాయకత్వంలో "తెలంగాణ ప్రజల గొంతు- రాజకీయ పోరాట సభ" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు కులమత తేడాలు లేకుండా ముందుగా కట్ట మైసమ్మ గుడిలో రేణుక ఎల్లమ్మకు పూజలు చేశారు. అనంతరం మౌలాలి దర్గా, బీతల చర్చిలో కూడా ప్రార్థనలు చేసి ఐక్యతను చాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 25 వ తేదీన ఉదయం 8 గంటలకు మునిరాబాద్‌లోని అద్వైయ కన్వెన్షన్ వద్ద జరగనున్న మహాసభకు మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి మహాసభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రాముడి వెంకట్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లలిత యాదవ్, ఉప్పల్ ఇంచార్జి వేముల భవాని, సీనియర్ నాయకులు నవీన్ యాదవ్, కుసుమ రజిత, శ్రావణ ముదిరాజ్, విజయలక్ష్మి ముదిరాజ్, రామా, సాయి లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం

పృథ్వీరాజ్ వెంటనే క్షమాపణ చెప్పాలీ



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 21 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడు పృథ్వీరాజ్‌పై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు బూటకపు, తప్పుడు మరియు అసత్యమని ఖండించారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పార్లమెంటులో పోరాటం చేసిన మహానేత పొన్నం ప్రభాకర్‌పై ఇలాంటి ఆరోపణలు చేయడం అసహ్యకరమని పేర్కొన్నారు. తెలంగాణ కోసం జరిగిన పోరాటంలో ఆయనకు ఇతర రాష్ట్రాల ఎంపీలతో ఎలాంటి సంబంధం లేకుండా కేవలం రాష్ట్ర హక్కుల కోసం మాత్రమే పోరాడారని తెలిపారు. ఆ సమయంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఎంపీ ఒకరు కోపోద్రిక్తుడై పొన్నం ప్రభాకర్ ముఖంపై పెప్పర్ స్ప్రే చేయడం జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ ఘటనలను బూటకమని పేర్కొంటున్న పృథ్వీరాజ్ తన వ్యాఖ్యలకు ఆధారాలు చూపాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రివర్యులు, మాజీ ఎంపీగా ఎన్నో పదవులు నిర్వహించిన వ్యక్తిపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులపై బురదజల్లే ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తల్లి శ్రీమతి సోనియా గాంధీ దయవల్ల సాధ్యమైందని, అలాగే అమరవీరుల త్యాగాల ఫలితమే ఈ రాష్ట్రం అని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, అనభేరి ప్రభాకర్, శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య వంటి అమరవీరుల త్యాగాలను స్మరించారు. అసెంబ్లీ ముట్టడులు, వంటవార్పులు, రాస్తారోకోలు, ధర్నాలు వంటి ఉద్యమాల్లో కాంగ్రెస్ నాయకులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ కోసం బీజేపీ ఎప్పుడూ పోరాడిన దాఖలాలు లేవని విమర్శించారు. కాబట్టి బీజేపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేదంటే తీవ్రంగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి రాజు, అంబాల రాజ్ కుమార్, బొల్లంపల్లి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం
22 ఏప్రిల్
2026


## స్పష్టమైన ప్రణాళికతో కొత్త విద్యా సంవత్సరానికి సిద్ధం కావాలి

### డీఈఓ నాగలక్ష్మి



**కొత్తగూడెం, ఏప్రిల్ 21(నినాదం) :** జిల్లాలో వచ్చే విద్యా సంవత్సరాన్ని సమర్థవంతంగా ప్రారంభించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) బి. నాగలక్ష్మి సూచించారు. కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన సంవత్సరాంత సమీక్ష సమావేశంలో ఆమె మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రాథమిక స్థాయిలో అమలైన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్.ఎల్.ఎన్), ఉన్నత స్థాయిలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని సమీక్షించి, లోటుపాట్లను గుర్తించి తదుపరి సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో పని చేసి 100 శాతం ఫలితాల సాధన లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పాఠశాల వారీగా విద్యార్థుల నమోదు, మూతపడిన పాఠశాలల పునఃప్రారంభం, గత ఏడాదితో పోల్చితే నమోదు మార్పులు, విద్యార్థుల ఆధార్ మరియు అపార్ స్థితి, మౌలిక వసతుల లభ్యత వంటి అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. తద్వారా వచ్చే విద్యా సంవత్సరానికి స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న మరమ్మతులు, నిర్మాణ పనులపై కూడా ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులతో కలిసి సమీక్షించారు. భవిత భవనాల నిర్మాణంలో జరుగుతున్న జాప్యాలను నివారించి, పాఠశాలలు పునఃప్రారంభం నాటికి పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. వేసవి సెలవుల సమయంలో విద్యార్థులు అభ్యసనానికి దూరం కాకుండా ఉండేందుకు 45 రోజులపాటు అనుసరించాల్సిన రాతపని విధానంపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ ఎస్.కే. సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, బాలిక విద్యా కోఆర్డినేటర్ జే. అన్నమ్మ, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలి

### మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందాలి.

### విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్





**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 21, (నినాదం):** జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో సంక్షేమ వారోత్సవాలు విజయవంతంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తేదీ 20 నుండి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా మరికల్ పీఎం శ్రీ సోషల్ వెల్ఫేర్ పాఠశాల, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు అలాగే జూనియర్ కళాశాలలో సంక్షేమ వారోత్సవాలు సమర్థవంతంగా నిర్వహించాలని , కిచెన్ తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంటగది, స్టోర్ రూమ్, రైస్ రూమ్ లో బియ్యం చూసినారు, డైనింగ్ హాల్ తో పాటు పరిసరాలను పరిశీలించారు. ఫ్యాన్స్ లైట్స్ అన్ని ఉన్నాయ్ ప్రిన్సిపల్ నీ అడిగినరూ. బిల్డింగ్ మొత్తం తిరిగి చూసినారు. మెనూను తప్పక పాటించి పిల్లలకు సమయానికి ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. ఈ సందర్భంగ విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించి విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, ప్రిన్సిపాల్ తాసిల్దార్ పి ఆర్ ఈ ఈ ఎంపీడీవో టీచర్లు, సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బొగ్గు అమ్మకం విధానం లోనూ ప్రభుత్వ సంస్థలు సత్తా చాటాలి

### కోల్ ఎక్స్ఛేంజ్ అమ్మకం విధానంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### తక్కువ ధరకు బొగ్గు విక్రయించి మార్కెట్లో నిలదొక్కుకోవాలి

### దేశవ్యాప్త బొగ్గు గనుల పనితీరుపై సమీక్షలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సూచనలు

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి







**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఏప్రిల్ 21(నినాదం) :** భారత దేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్న నేపథ్యంలో ప్రతీ ప్రభుత్వ సంస్థ కూడా బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పోటీ మార్కెట్లో నిలదొక్కుకునేలా కృషి చేయాలని, సింగరేణి సంస్థ కూడా ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని, నాణ్యతా ప్రమాణాలు పెంచుకొని ముందుకు సాగాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కొత్త ఢిల్లీ నుంచి ఆయన దేశవ్యాప్త బొగ్గు కంపెనీల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బొగ్గు వినియోగదారులు తమకు నచ్చిన చోట నచ్చిన గ్రేడు బొగ్గును పొందే విధంగా నేషనల్ కోల్ ఎక్స్ఛేంజ్ ద్వారా బొగ్గు అమ్మకపు విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని, కనుక ప్రభుత్వ సంస్థలు పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి బొగ్గు నాణ్యతా పాటించడం అత్యవసరమన్నారు. ఉత్పత్తి వ్యయం తగ్గించుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని తద్వారా తమ బొగ్గు మార్కెట్లను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి పై కూడా సమీక్షిస్తూ నేటి పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి సింగరేణి సంస్థ నాణ్యమైన బొగ్గును తక్కువ ధరకు అమ్మడానికి కృషి చేయాలని అలాగే కొత్త గనులను చేపడుతూ నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి సింగరేణి తరపున సమీక్షలో పాల్గొన్న సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ఈ ఏడాది ఐదు కొత్త ఓపెన్ కాస్ట్ గనుల ప్రారంభానికి అవసరమైన అనుమతుల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఇల్లందులోని జేకే ఓసీ, మణుగూరు ఓపెన్ కాస్ట్ ఎక్స్టెన్షన్, రామగుండం ఓపెన్ కాస్ట్ 1ఫేజ్ 3, గోలేటి ఓసీ, ఆర్కే ఓపెన్ కాస్ట్ గనులు ఉన్నాయన్నారు. వీటికి అటవీ, పర్యావరణ శాఖల అనుమతులు అవసరమై ఉన్నాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ వినియోగదారులకు మరింత నాణ్యమైన బొగ్గును అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎండాకాలం బొగ్గు నిల్వలు లేకుండా రవాణా పెంచుతున్నట్లు వివరించారు. కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ భూమి అందుబాటులో లేనందున, సింగరేణిలో కొత్తగనులను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు వీలుగా సింగరేణి సంస్థకు సీపీఎస్యూ హోదా అవసరమై ఉందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి భవన్ నుంచి సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), తిరుమలరావు (ఈ అండ్ ఎం), ఈడీ(కోల్ మూమెంట్) బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవరీ చైల్డ్ రీడ్ కార్యక్రమంలో వైరా సిపిఎస్ పాఠశాలకు అవార్డు



**వైరా ఏప్రిల్ 21 (నినాదం):** ఎవరీ చైల్డ్ రీడ్ అనే కార్యక్రమంలో వైరా సిపిఎస్ ( గుట్ట బడి ) ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, జిల్లా విద్యాశాఖ అధికారిని చైతన్య జైని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడే విధంగా ప్రోత్సహించేందుకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో వైరా సిపిఎస్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచారని పేర్కొన్నారు. ఈ పాఠశాల విద్యార్థులందరూ ఇంగ్లీష్ చదవడం తో పాటు, మాట్లాడే విధంగా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని ఉపాధ్యాయులను అభినందించారు పాఠశాలకు హైయెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును ఉపాధ్యాయ బృందం ఆర్ శ్రీనివాస చారి, పెనుగొండ ఉపేందర్ రావు తదితరులకు కలెక్టర్, డీఈవో చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

### ప్రజావాణి ఫిర్యాదుకు స్పందించిన ఆర్మూర్ సబ్ కలెక్టర్



**ఆర్మూర్, ఏప్రిల్ 21( నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఎర్గట మండలంలోని తొర్తి గ్రామంలో గల రైతుల పంట పొలాల్లోకి గ్రామ డ్రైనేజీ నీరు పంట పొలాల్లోకి చేరి పంటలు నష్టపోతున్నామంటూ, గ్రామ రైతులు ప్రజావాణిలో చేసిన ఫిర్యాదుపై, స్పందించిఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవీయ మంగళవారం రోజున నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఎయిర్ గట్ల మండలంలోని తొర్తి గ్రామాన్ని సందర్శించి, పర్యటించి, క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించి, బాధిత రైతులతో,అధికారులతో, గ్రామ ప్రజా పరిధిలో కలిసి సమస్య పరిష్కారానికి గల వివరాలను ఆర్మూర్ సబ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవియా మాట్లాడారు, నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఎర్గట్ల మండలం కేంద్రం తొర్తి గ్రామానికి చెందిన డ్రైనేజీ మురుగునీరు తమ వ్యవసాయ భూముల్లోకి వస్తోందని, దీనివల్ల పంటలు దెబ్బతింటున్నాయని గతంలో కొంతమంది రైతులు 'ప్రజావాణి' లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన సబ్ కలెక్టర్, మంగళవారం నేరుగా గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. సబ్ కలెక్టర్ స్వయంగా రైతుల పొలాలను, మురుగునీరు ప్రవహిస్తున్న డ్రైనేజీ కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఉన్న పలువురు అధికారులు, గ్రామ సర్పంచ్ పెద్దలు సమస్య తీవ్రతను ఆయనకు వివరించారు. "రైతులు, గ్రామ పెద్దలు, సంబంధిత అధికారులు అందరూ కలిసి కూర్చుని చర్చించుకోవాలి. ఎవరికీ నష్టం కలగకుండా ఈ డ్రైనేజీ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ గట్ల మండల తహసీల్దార్ మల్లయ్య, ఎంపీ ఓ, శివ చరణ్, డిప్యూటీ ఈ. ఈ, ఏఈ, జిపి పాలకవర్గ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు, ఏరుగట్ల మండల రెవెన్యూ అధికారితోపాటు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామంలోని డ్రైనేజీ మురికి నీరు పంట పొలాల్లోకి వెళ్లకుండా సమస్య పరిష్కారానికి అధికారులు త్వరితగతిన పరిష్కరించి, అటు రైతులకు, ఇటు గ్రామస్తులకు న్యాయం జరిగేలా, రైతులకు, గ్రామ ప్రజలకు ఎలాంటిఇబ్బంది కలగకుండా చూడాలని ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవియా సూచించి ఆదేశించారు.

## గురుకుల విద్యార్థిని సన్మానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం)** గోపాల్ పేట మండలం బుద్దారం గురుకుల విద్యార్థిని పల్లవి ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపిసి గ్రూపులో 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం వారి స్వగృహంలో పల్లవిని సన్మానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ గురుకులంలో ప్రతిభ చూపిన పల్లవికి నూతన దుస్తులు బహుకరించారు. ఉన్నత విద్యను అభ్యసించి సమాజ సేవకు ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, గోపాల్ పేట సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్, కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, వడ్డెమాన్ రవి, నాగరాజు, జోహెబ్ హుస్సేన్, సయ్యద్ జమీల్, యూసుఫ్, సేనాపతి, విజయ్ సాగర్, రాము, తదితరులు ఉన్నారు



## సేఫ్టీ మాక్ డ్రిల్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**కాగజ్‌నగర్ ఏప్రిల్ 21(నినాదం) :** పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా యజమాన్యాలు పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిత ఆదేశించారు మంగళవారం కాగజ్‌నగర్‌లోని సిర్పూర్ పేపర్ మిల్లు లో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు క్లోరిన్, యాసిడ్ వంటి విషపూరిత పదార్థాల లీకేజీ కాకుండా నిపుణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ?అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఇళ్ల గణన శిక్షణలో పాల్గొన్న కలెక్టర్ ఎన్యూమరేటర్లు ఎలాంటి పొరపాట్లు లేకుండా సమాచారాన్ని సేకరించాలని, మాస్టర్ ట్రైనర్ల సూచనలను శ్రద్ధగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమల అధికారులు మరియు గణాంక శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణను హిమాచల్‌లా మారుస్తున్న రేవంత్ రెడ్డి

### బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**కాగజ్ నగర్ ఏప్రిల్ 21.(నినాదం) :** కాంగ్రెస్ నాయకత్వంలో తెలంగాణ భవిష్యత్తు అంధకారంలో పడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు వల్ల రాష్ట్రం మరో హిమాచల్ ప్రదేశ్‌లా ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. కాగజ్ నగర్‌లో జరిగిన పోడు రైతుల సమ్మేళనంలో ఆయన మాట్లాడాతు హిమాచల్ ప్రదేశ్‌లో అసాధ్యమైన హామీలిచ్చి నేడు జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి కాంగ్రెస్ చేరిందని తెలంగాణలోనూ అదే పరిస్థితి పునరావృతమవుతుందని విమర్శించారు. కేసీఆర్ మాటల్లో రాష్ట్ర అభివృద్ధి పట్ల ఆరాటం కనిపిస్తే, రేవంత్ రెడ్డి మాటల్లో వీధి రౌడీలు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల భాష కనిపిస్తోందని మండిపడ్డారు మేడిగడ్డపై గతంలో జరిగిన బాంబు దాడి కేసును ప్రభుత్వం ఎందుకు రివ్యూ చేయడం లేదని, దీని వెనుక కాంగ్రెస్–బీజేపీ కుట్ర ఉందని ఆరోపించారు. అటవీ అధికారుల జులుం పెరిగిందని పోడు రైతులపై దౌర్జన్యాలు ఆపకపోతే జాతీయ కమిషన్లను ఆశ్రయిస్తామని హెచ్చరించారు స్థానిక పోలు రైతులకు తాము మద్దతు ఉంటుందని తెలిపారు సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు దొంగ దీక్షలు చేస్తున్నారని ప్రజల సమస్యల కంటే రాజకీయ స్వలాభానికే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కొంగ సత్యనారాయణ మాజీ కౌన్సిలర్ మీనాజ్ కాశీపాక రాజు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ డంపింగ్ యార్డ్‌లో అగ్ని ప్రమాదం






**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 21, (నినాదం):** అగ్ని ప్రమాదం సంభవించడంతో నారాయణపేట మున్సిపల్ డంపింగ్ యార్డ్ పూర్తిగా దగ్ధం. ఇంకా అదుపులోకి రాని పొగ మంటలు. మంగళవారం నాడు పగిడిమర్రి రోడ్డులో గల మున్సిపల్ డంపింగ్ యార్డులో మధ్యాహ్నం ఒంటిగంట నలభై నిమిషాల ప్రాంతంలో అనుకోకుండా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అలర్ట్ అయిన అక్కడ సిబ్బంది మున్సిపల్ అధికారులకు, ఫైర్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. వెంటనే అప్రమత్తమైన ఫైర్ సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్లతో డంపింగ్ యార్డ్ కు చేరుకొని మంటలు అదుపు చేసే పనిలో నిమగ్నమయ్యారు. భారీ ఎత్తున ఎగసిపడుతున్న పొగతో కూడిన మంటలు అదుపులోకి రాకపోవడంతో రాత్రి 8:30 సమయం వరకు కూడా నిప్పు రవ్వలు ఎగసిపడుతూనే ఉన్నాయని తెలిపారు. డంపింగ్ యార్డ్ సిబ్బంది మాటల్లో యార్డ్లో గల ట్రాన్స్ఫార్మర్ తీగలపై పక్షులు కూర్చోవడంతో షాక్ సర్క్యూట్ కు గురై నిప్పురవ్వలు రాలిపడటంతో మంటలు చెలరేగినట్టు తెలిపారు. మరికొన్ని వివరాలు ఫైర్ అధికారులను అడగగా కేర్ లెస్ స్మోకింగ్ అయి ఉండొచ్చు ఇతరత్రా కారణాలు కావచ్చని చెప్పుకొచ్చారు. ఇంకా పొగ మంటలు అదుపులోకి రాలేదని ఫైర్ సిబ్బంది తెలిపారు. ఈ రెండు ఫైర్ వాహనాలు సరిపోవడం లేదని అన్నారు. ఈ రాత్రికి వర్షం పడితే గాని డంపింగ్ యార్డ్ మంటలని పూర్తిగా అర్పలేమని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న అదనపు డీసీపీ బస్వారెడ్డిని సన్మానించిన సీపీ




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం) :** నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్) బస్వా రెడ్డి బదిలీపై వెళ్తున్న సందర్భంగా నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు బస్వా రెడ్డి సేవలను ప్రశంసిస్తూ, పోలీస్ విభాగంలో ఆయన చేసిన కృషి, కట్టుదిట్టమైన పరిపాలన, ప్రజల భద్రత కోసం తీసుకున్న చర్యలను గుర్తుచేశారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు కవితరెడ్డి, రజనీకాంత్, పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 22 ఏప్రిల్ 2026

## కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలం



**-ఉద్యోగులు విధులకు హాజరుకావాలని తెలంగాణ ఆర్టీసీ వీసీ ఎండి వై. నాగిరెడ్డి పిలుపు**

**కుత్బుల్లాపూర్,** (నినాదం)ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం అత్యంత సానుకూలంగా స్పందించిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండి) వై. నాగిరెడ్డి తెలిపారు. కార్మికుల డిమాండ్లపై సమగ్రంగా చర్చించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఐఏఎస్ అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటీ మంగళవారం కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై చర్చలు జరిపిందని ఆయన వివరించారు.కార్మికులు కోరుతున్న డిమాండ్లలో కొన్ని ఆర్థికపరమైనవి మరియు సంక్లిష్టమైన అంశాలు ఉన్నందున, వాటిని లోతుగా పరిశీలించి పరిష్కరించడానికి ప్రభుత్వానికి కనీసం నాలుగు వారాల సమయం పడుతుందని, ఈ మేరకు ప్రభుత్వం గడువు కోరినట్లు నాగిరెడ్డి పేర్కొన్నారు. సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.అయితే, కొన్ని సంఘాలు వాస్తవాలను విస్మరించి సమ్మెకు పిలుపునిస్తూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన ఆక్షేపించారు. ఇటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, సంస్థ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కార్మికులందరూ విధులకు హాజరై ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఆర్టీసీపైనే ఆధారపడి ప్రయాణించే దినసరి కూలీలు, చిరు ఉద్యోగులు మరియు సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని, అందరూ బాధ్యతాయుతంగా విధుల్లో పాల్గొనాలని ఎండి నాగిరెడ్డి కోరారు.

### ఇంటర్ లో ప్రతిభ చూపిన
## విద్యార్థినికి మాజీ మంత్రి సన్మానం



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 21 (నినాదం)** : ఇటీవల వెలువడిన ఇంటర్ పరీక్షఫలితాల్లో వనపర్తి పట్టణంలోని స్కాలర్స్ కళాశాల విద్యార్థిని మహాలక్ష్మిఇంటర్ రెండవ సంవత్సరం బైపిసి లో 1000 మార్కులకు గాను 993 మార్కులుసాధించింది.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిమంగళవారం వారి స్వగృహంలో మహాలక్ష్మిని సన్మానించి తల్లిదండ్రులు చంద్రకళచంద్రమౌళిలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డిమాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి సమాజ సేవకు ఉపయోగపడాలని, తాను అండగాఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నందిమల్లఅశోక్, ప్రేమ్ నాథ్‌రెడ్డి, పవిత్ర, భాను ప్రకాష్, నీలస్వామి, వెంకట్ సాగర్, రవి ప్రకాష్ నాగరాజు, మోహనా చారి, సేనాపతి తదితరులు ఉన్నారు



## నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**కల్వకుర్తి ఏప్రిల్ 21 (నినాదం):**
తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలోని మల్లికార్జున నీ ఈ రెండు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని సబ్ స్టేషన్ 2 కోట్ల 50 లక్షల వ్యయంతో పెట్టిన అదనపు 5 ఎం ఎం ట్రాన్స్ఫారం ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సొల్లు రంగమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ యటా గీత నరసింహ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ డి ఈ మండల ఎలక్ట్రిసిటీ ఎ ఇ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, స్థానిక నాయకులు మాజీ ఎంపిటిసి రాములు, రాజేందర్ రెడ్డి, చిత్తరంజన్, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు,మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంతో ఆర్టీసీ జేఏసీ చర్చలు విఫలం
### -మోగిన సమ్మె సైరన్



**జమ్మికుంట, ఏప్రిల్ 21 (నినాదం)** రాష్ట్ర ప్రభుత్వంతో టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ జరిపిన చర్చలు విఫలం కావడంతో మంగళవారం అర్ధరాత్రి నుండి ఆర్టీసీ సమ్మె సైరన్ మోగించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కమిటీ నాలుగు వారాల సమయం కోరగా అందుకు ఆర్టీసీ జేఏసీ అంగీకరించలేదు. కాగా ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం వేతన సవరణ అమలుతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. వేతన సవరణ తో పాటు ఇతర డిమాండ్లను పరిష్కరించాలని ఆర్టీసీ జేఏసీ సమ్మె చేస్తున్నారు. ఆర్టిసి సమ్మెతో ప్రయాణికులకు తప్పని కష్టాలు. ఒకవైపు వేసవికాలం రెండు రోజుల్లో పాఠశాలలకు సెలవులు రానున్నాయి. ఇప్పుడు ఉన్నఫలంగా ఆర్టీసీ సమ్మెకు వెళ్లడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం కనబడుతుంది. ఆర్టీసీ సమ్మెతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తుందా లేదా అనేది వేచి చూడాల్సిందే.

### ఆదాబ్ హైదరాబాద్' పై
# పరువు నష్టం దావా వేసిన అలంపూర్ ప్రధాన అర్చకులు

**-ఆదాబ్ హైదరాబాద్ పత్రికకు లీగల్ నోటీసులు జారీ**


సోమవారం 20-04-2026
ఆదాబ్ హైదరాబాద్
మద్యానికి, డ్రగ్స్‌కు అలవాటుపడి
జీవితాన్ని నాశనం చేసుకున్న ప్రధాన అర్చకుడు..



గద్వాల బ్యూరో ఏప్రిల్ 22 (నినాదం): జర్నలిజం విలువలను వదిలేసి, వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న తీరుపై జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై అసత్య కథనాన్ని ప్రచురించిన 'ఆదాబ్ హైదరాబాద్' పత్రికా యాజమాన్యం మరియు ఎడిటర్‌పై కఠిన చట్టపరమైన చర్యలకు ఆయన ఉపక్రమించారు. ఈ మేరకు ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఆర్. చంద్రశేఖర్ రెడ్డి ద్వారా రూ.కోటి రూపాయల పరువు నష్టం దావా నోటీసులను పంపారు.

**అసలేం జరిగింది?**
ఏప్రిల్ 20వ తేదీన 'ఆదాబ్ హైదరాబాద్' పత్రికలో ప్రచురితమైన ఒక కథనం తీవ్ర కలకలం రేపింది. "మద్యం, డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకున్న వ్యక్తిగా ప్రధాన అర్చకులు" అంటూ ఆనంద్ శర్మ పేరును, ఫోటోను ఆపాదిస్తూ ఆ పత్రిక కథనాన్ని వండి వార్చింది. వార్త లోపల మాత్రం జయంతి శ్రీనివాస్ శర్మ అనే వ్యక్తి గురించి ప్రస్తావించిన ప్పటికీ... మెయిన్ హెడ్డింగ్‌లో మాత్రం ఉద్దేశపూర్వకంగా ఆనంద్ శర్మ ఫోటోను వాడి ఆయన ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించడం గమనార్హం. ఈ తప్పుడు కథనంపై స్పందించిన ఆనంద్ శర్మ, పత్రికా యాజమాన్య వైఖరిని తీవ్రంగా తప్పుపడుతూ ఆయన ఈ విదంగా ప్రధానాంశాలను వ్యక్తపరి చారు.

**స్క్రిప్ట్ జర్నలిజం**
ఎవరో రాసిచ్చిన తప్పుడు స్క్రిప్టును కనీస విచక్షణ లేకుండా, వాస్తవాలు తెలుసుకోకుండా ప్రచురించడం జర్నలిజం విలువలకు తిలోదకాలు ఇవ్వడమే.

**వివరణ కోరకపోవడం**
"నా ఫోటో, నా పేరు వాడుతున్నప్పుడు కనీసం నా వివరణ తీసుకోవాలనే ప్రాథమిక సూత్రాన్ని కూడా పత్రిక పాటించలేదు.

**మానసిక వేదన**
ఎటువంటి తప్పు చేయని నాపై, అత్యంత పవిత్రమైన స్థానంలో ఉన్న నాపై ఇటువంటి నీచమైన ఆరోపణలు చేయడం నన్ను, నా కుటుంబాన్ని తీవ్ర మానసిక వేదనకు గురిచేసింది.

**న్యాయ పోరాటం**
అబద్ధపు వార్తలతో పబ్బం గడుపుకునే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. కోర్టు ద్వారా న్యాయం తేల్చుకుంటాను. తక్షణమే స్పందించకుంటే రూ.కోటి రూపాయల పరువు నష్టం దావాకు సిద్ధంగా ఉండాలని హెచ్చరిస్తున్నాను.

**న్యాయవాది స్పందన**
హైకోర్టు ప్రముఖ న్యాయవాది చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఒక వ్యక్తి గౌరవ మర్యాదలకు భంగం కలిగించే విధంగా, ఆధారాలు లేని వార్తలను ప్రచురించడం సివిల్ మరియు క్రిమినల్ నేరాల కిందకు వస్తుందని తెలిపారు. చట్టపరంగా ఈ అంశాన్ని తార్కిక ముగింపు వరకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఆలయ గౌరవానికి, అర్చక వ్యవస్థ ప్రతిష్టకు భంగం కలిగించిన సదరు పత్రికపై భక్తులు సైతం సోషల్ మీడియా వేదికగా మండిపడుతున్నారు. నిష్పాక్షికంగా ఉండాల్సిన పత్రికలు, వ్యక్తిగత కక్షల కోసం వేదికగా మారడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి అన్నారు.

## ప్రధాన రహదారిపై ప్రమాదకర కూడలి





**-స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్**

**హుజురాబాద్,ఏప్రిల్ 21(నినాదం):**హుజురాబాద్ పట్టణంలో మరోసారి రోడ్డు భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న ప్రధాన రహదారి కూడలి ప్రమాదకరంగా మారి, స్థానిక ప్రజలకు భయం కలిగిస్తోంది. నేషనల్ హైవే కావడంతో ఈ మార్గంలో రోజూ భారీ వాహన రద్దీ ఉండటం, వేగంగా వెళ్తున్న లారీలు మరియు ఇతర వాహనాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.గతంలో ఈ కూడలి వద్ద పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా భారీ లారీలు నియంత్రణ కోల్పోయి బోల్తా పడిన ఘటనలు నమోదయ్యాయి. కొన్నిసార్లు లారీలు కళాశాల ప్రహరీ గోడను ఢీకొట్టడం కూడా జరిగింది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.ప్రత్యేకంగా కళాశాల సమీపం కావడంతో విద్యార్థుల రాకపోకలు ఎక్కువగా ఉండటం, రహదారి దాటేటప్పుడు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం, స్పీడ్ లిమిట్స్ పాటించకపోవడం, హెచ్చరిక బోర్డులు లేకపోవడం వంటి సమస్యలు ఈ ప్రాంతంలో ప్రమాదాలను మరింత పెంచుతున్నాయని వారు అంటున్నారు.ఈ నేపథ్యంలో, ప్రమాదాలను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చెయ్యాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.అధికారులు వెంటనే స్పందించి, తగిన భద్రతా చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల ప్రాణ భద్రత దృష్ట్యా ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభా

**-జాతీయ స్థాయిలో అగ్ర ర్యాంకులు**
**-అడ్వాన్స్‌డ్‌కు 50 శాతం అర్హత**
**-చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి**




కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం )జేఈఈ మెయిన్స్-2026 ఫలితాలు లో శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు జాతీయ స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించి ప్రతిభను చాటారు. యం. సిరిచందన (143), టి. సాయి సిరి (164), యం. శ్రీసంజన (1008), కె. అభినవ్ (1141) తదితరులు అగ్ర స్థానాల్లో నిలిచారు. అలాగే యం. శ్రీరాంరెడ్డి (14515), భూక్య శ్రీవిద్య (15870), గుగ్లవత్ యోగేశ్వర్ (17557), గుగ్లవత్ పల్లవి (19745) వంటి విద్యార్థులు కూడా మంచి ర్యాంకులు సాధించారు.ఈ సంవత్సరం పరీక్షకు హాజరైన విద్యార్థుల్లో సుమారు 50 శాతం మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించడం విశేషం. నిరంతర పర్యవేక్షణ, సక్రమ మార్గదర్శనం, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం ఈ విజయానికి కారణమని సంస్థ వెల్లడించింది.రాబోయే అడ్వాన్స్‌డ్ పరీక్షలో కూడా ఇదే స్థాయి ప్రతిభను కొనసాగించి ప్రతిష్టాత్మక ఐఐటీ సంస్థల్లో సీట్లు సాధిస్తారని యాజమాన్యం విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా అగ్ర ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను చైర్మన్ రమేష్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపల్స్, ఎజిఎం శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## దుబ్బ మల్లన్న ఆలయ కమిటీ చైర్మెన్ ను సన్మానించిన ప్రణవ్



**జమ్మికుంట, ఏప్రిల్ 21 (నినాదం):**
అత్యంత మహిమ కలిగిన పుణ్యక్షేత్రంగా దుబ్బ మల్లన్న ప్రాంతం విరాజిల్లుతుందని,దుబ్బ మల్లన్న దేవస్థాన ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం నాడు దుబ్బ మల్లన్న ఆలయ కమిటీ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం నాడు ఆలయ చైర్మెన్ ముద్దమల్ల రవీందర్,కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్ తాగునీటి రిజర్వాయర్‌ను పరిశీలన

### నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం )నగరంలోని త్రాగునీటి సరఫరా వ్యవస్థను సమీక్షించారు. మంగళవారం హై లెవల్ ఎస్ఆర్ఆర్ త్రాగునీటి రిజర్వాయర్‌ను సందర్శించిన ఆయన, నీటి నిల్వ సామర్థ్యం, పంపింగ్ విధానం, మోటార్ల పనితీరును పరిశీలించారు.డివిజన్‌ల వారీగా అమలు చేస్తున్న నీటి సరఫరా సమయపాలనపై వివరాలు తెలుసుకుని, విలీన గ్రామాలైన 1, 2 డివిజన్‌లకు కూడా సమయానికి నీరు అందించాలని అధికారులకు సూచించారు. హై లెవల్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు తగినంత త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఎక్కడా నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సరఫరా సమయంలో వాల్వ్‌ల నిర్వహణ, పైపులైన్‌ల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. లీకేజీలు గుర్తించిన వెంటనే మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని చెప్పారు.ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నగర ప్రజలకు నిరంతర త్రాగునీరు అందించడంలో అధికారులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని మేయర్ కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భారీ అపర్ణ జితేందర్‌తో పాటు ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ట్ ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ




**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 21 (నినాదం) :**
ఆర్ట్ ఎగ్జిబిషన్ పోస్టర్ ను మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ అమరేందర్ మరియు జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఆవిష్కరించారు. వంగూర్ మండలం తుమ్మలపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి కట్టా రిక్కీతేజ్ గీసిన చిత్రాలతో ఆర్ట్ ఎగ్జిబిషన్ ఈ నెల 25 26 వ తేదీలలో బంజారహిల్స్ లోని లమకాన్ కళావేదికలో నిర్వహించడం జరుగుతుంది. ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ పోస్టర్ ను నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అమరేందర్ మరియు జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ కలెక్టరేట్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య షర్ఫుద్దీన్ మురళీధర్ రెడ్డి మరియు విద్యార్థి రిక్కీ తేజ తండ్రి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## టి.జి.ఎస్.ఆర్.టి.సి సమ్మెకు సిద్ధం



**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 22 (నినాదం):**
జోగులాంబ గద్వాల్ ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెలో భాగంగా మంగళవారం సమావేశం నిర్వహించి, రేపటి సమ్మెకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పేర్కొన్న ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గత ప్రభుత్వం విధించిన తాత్కాలిక నిషేధాన్ని ఎత్తివేసి యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని కోరారు.అలాగే 2021, 2025 పిఆర్సీలను అమలు చేయాలని, 2017 పిఆర్సీ బకాయిలపై తక్షణమే చర్చలు జరిపి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

### వరి ధాన్యం కొనుగోళ్లు
## పకడ్బందీగా నిర్వహించాలి
**-కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్, ఏప్రిల్ 21(నినాదం )**జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు సక్రమ ప్రణాళికతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ధాన్యం విక్రయించిన వెంటనే రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 318 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే కొన్నింటిని ప్రారంభించగా, మిగిలినవి త్వరలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కేంద్రాల ద్వారా మాత్రమే మద్దతు ధర లభిస్తుందని రైతులకు తెలియజేయాలని సూచించారు.పౌర సరఫరాలు, గ్రామీణాభివృద్ధి, సహకార, మార్కెటింగ్, రెవెన్యూ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి కొనుగోళ్లు సజావుగా సాగాలని ఆదేశించారు. ప్రతి కేంద్రంలో తాగునీరు, నీడ, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలతో పాటు గన్ని సంచులు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, శుద్ధి యంత్రాలు సిద్ధంగా ఉండాలని చెప్పారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలని, జిల్లా, మండల స్థాయిలో నోడల్ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, చెల్లింపులు వేగంగా జరిగేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.వివిధ సంస్థల ద్వారా నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల పనితీరును సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.